



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 12 సంచిక : 259 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | ఆదివారం 24 మే 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :259 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | SUN 24 MAY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur





## లండన్ వెళ్లొచ్చినా సైకో తత్వం పోలేదు

- రాజారెడ్డి రాజ్యాంగం, హత్యల చరిత్రను ప్రజలు మర్చిపోలేదన్న అనగాని
- గొడ్డలి పార్టీ అధ్యక్షుడు బాబాయ్ హత్య కేసులో నిందితులను కాపాడారని ఆరోపణ
- తల్లినీ, చెల్లినీ తరిమేసిన వ్యక్తిత్వం ఆయనదని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:"గొడ్డలి పార్టీ అధ్యక్షుడు" కొత్తగా తాను అమాయకుడినని, అహింసావాదినని మాట్లాడుతున్నారని, కానీ ఆయన చరిత్ర, ఆయన పూర్వీకుల చరిత్ర ఏమిటో ప్రపంచమంతటికీ తెలుసని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆయన చేసిన దారుణాలు, హత్యల గురించి రాయలసీమలో ఏ గడపను అడిగినా చెబుతారని అన్నారు. రాజారెడ్డి రాజ్యాంగం గురించి అడిగితే కతలు కథలుగా వివరిస్తారని, అలాంటి రాజారెడ్డి పోలికలు తనకు

- మిగతా 2లో




## మంచోడినంటూ జగన్ సెల్ఫ్ సర్టిఫికెట్లు ఇచ్చుకుంటున్నాడు

- తాను మంచోడినంటూ జగన్ సొంత డబ్బా కొట్టుకుంటున్నాడన్న కేశవ్
- ఆయన బాధితుడు కాదు, నేర చరిత్ర కలిగిన నిందితుడు అని విమర్శలు
- రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలకు బీజం వేసింది వైఎస్ కుటుంబమే అని ఆరోపణ
- రాజారెడ్డి అకృత్యాలపై త్వరలో సమగ్ర పుస్తకం విడుదల చేస్తామని వెల్లడి
- గొడ్డలి పార్టీ విధ్వంసం చేస్తే, కూటమి ప్రభుత్వం నిర్మాణం చేస్తోందని ఉద్ఘాటన



**పెన్ పవర్ డెస్క్:**తనకంటే మంచోడు లేడంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్ 'సెల్ఫ్ సర్టిఫికెట్లు' ఇచ్చుకోవడం విడ్డూరంగా ఉందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తీవ్రంగా ఎద్దేవా చేశారు. జగన్ ఎన్నటికీ బాధితుడు కాదని, ఆయనో నేర చరిత్ర కలిగిన నిందితుడని సంచలన ఆరోపణలు చేశారు. తనపై జరిగిన క్రిమినల్ చర్యలను కప్పిపుచ్చుకునేందుకే జగన్ శాంతిదూతలా నటిస్తున్నారని విమర్శించారు. శనివారం విజయవాడలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో బీజేపీ ఎంపీ సీఎం రమేష్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇటీవల జగన్ చేసిన వ్యాఖ్యలపై టీడీపీ, బీజేపీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**జగన్‌ది నేర చరిత్ర.. ఫ్యాక్షన్‌కు ఆద్యులు వారే**

ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, "జగన్ బెంగళూరు ప్యాలెస్ నుంచి ఏపీకి వచ్చినప్పుడల్లా కొత్త వాదనలు తెరపైకి తెస్తారు. నిన్నటికి నిన్న ప్రెస్ మీట్ పెట్టి తనకంటే ఉత్తముడు, మంచోడు లేడంటూ సొంతంగా సర్టిఫికెట్ ఇచ్చుకున్నారు. సొంత బాబాయ్ వివేకాపై గొడ్డలివేటు వేసి, దాన్ని గుండెపోటుగా చిత్రీకరించేందుకు ప్రయత్నించిన

- మిగతా 2లో

## అది ముమ్మాటికీ గొడ్డలి పార్టీనే..

# ఇవిగో 11 నిదర్శనాలు

## వైసీపీపై చంద్రబాబు ఫైర్

- చిత్తూరు జిల్లా కండ్రిగలో సంజీవని సభ
- వైసీపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన చంద్రబాబు
- వివేకా హత్య నుంచి అభివృద్ధిపై వేటు వరకు ప్రస్తావన
- సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం అంటూ వ్యాఖ్య
- గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్ అని పిలుపు



**పెన్ పవర్ డెస్క్:**చిత్తూరు జిల్లా కండ్రిగలో జరిగిన సంజీవని ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 11 విషయాలు చెబుతానంటూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన 11 అరాచక, విధ్వంసకర ఘటనలను ఏకరువు పెట్టారు. ఈ నిర్వాకాల వల్లే వైసీపీని తాను 'గొడ్డలి పార్టీ' అని పిలుస్తున్నానని, ఆ పార్టీ ముమ్మాటికీ గొడ్డలి పార్టీనేనని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో గొడ్డలి పార్టీలకు చోటులేదు... సమాజానికి గొడ్డలి పార్టీ హానికరం... గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు.

1. వివేకా హత్య, నాటకాలు – అంతిమ లబ్ధిదారు ఎవరో ప్రతి ఒక్కరికీ తెలుసు
2. కోడికత్తి డ్రామా... గులకరాయి డ్రామా... ప్రజలను మోసం చేసే ఎత్తుగడ.
3. దళిత డ్రైవర్ సుబ్రమణ్యం హత్య, డోర్ డెలివరీ– నిందితుడికి వైసీపీ అండదండలు.
4. మాస్క్ అడిగిన దళిత డాక్టర్ పై దాడి -- వేధించి ప్రాణాలు తీసిన వైసీపీ ప్రభుత్వం.
5. కుటుంబ బంధాలపై గొడ్డలి వేటు -- ఆస్తి ఇవ్వకుండా తల్లికి, చెల్లికి అన్యాయం.
6. హిందూ దేవుళ్లపై అకృత్యాలు, అపవిత్ర కార్యక్రమాలు, కుట్రలు... తప్పుడు ప్రచారాలు.
7. పోలవరం, అమరావతి, పెట్టుబడులు, అభివృద్ధిపై గొడ్డలి పార్టీ వేటు.
8. నందం సుబ్బయ్య, చంద్రయ్య, జల్లయ్యల పీకలు కోసేంత రక్త దాహంతో వైసీపీ.
9. గంజాయి బ్యాచ్ లకు ప్రోత్సాహం...రప్పా రప్పా రంకెలు...జంతు రక్తంతో కటౌట్లకు అభిషేకాలు.
10. కారు కింద సొంత కార్యకర్త సింగయ్యను తొక్కించారు...కడపలో పెద్ద దస్తగిరిని చంపేశారు.
11. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుకు రోజుకో నాటకం. పాస్టర్లతో దాడి డ్రామాలు... అంటూ చంద్రబాబు పాయింట్ల వారీగా వివరించారు.



## మోదీతో మార్కో రూబియో కీలక చర్చలు..

### అమెరికా రావాలని ఆహ్వానం

- నాలుగు రోజుల భారత పర్యటనలో రూబియో
- భద్రత, వాణిజ్యం సహా కీలక రంగాలపై చర్చ
- యుద్ధం నేపథ్యంలో భేటీకి ప్రాధాన్యం

- మిగతా 2లో




## భవిష్యత్తులో యుద్ధాలు ఇలా ఉంటాయి

### సీడీఎస్ అనిల్ చౌహాన్

- భవిష్యత్ యుద్ధాలు బహుముఖంగా ఉంటాయన్న సీడీఎస్
- షిర్డీలో ఎన్ఐబీఈ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కాంప్లెక్స్ ప్రారంభం
- రక్షణ తయారీ, సాంకేతిక ఆవిష్కరణల కేంద్రంగా మారనున్న షిర్డీ
- ఏఐ, రోబోటిక్స్, డ్రోన్లదే భవిష్యత్ యుద్ధాల్లో కీలకపాత్ర
- రూ.38,000 కోట్లు దాటిన భారత రక్షణ ఎగుమతులు

- మిగతా 2లో

## రాజమండ్రిలో పవన్ టూర్... రేపు పడవ ప్రయాణం!

- నేడు సాయంత్రం రాజమహేంద్రవరం చేరుకోనున్న పవన్ కల్యాణ్
- నేడు సాయంత్రం అక్కడే బస
- పుష్కర్ ఘాట్ నుంచి కోటిలింగాల ఘాట్ వరకు పడవలో ప్రయాణించనున్న పవన్ కల్యాణ్



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాజమహేంద్ర వరంలో పర్యటించనున్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లను పరిశీలించి, అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

- మిగతా 2లో

## ఆవును జాతీయ జంతువుగా ప్రకటించండి

### ముస్లిం మత పెద్ద డిమాండ్



**పెన్ పవర్ డెస్క్:**ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని.. గోవ ధపై, బలి కోసం ఆవులను తరలించి చేసే అమ్మకా లపై దేశవ్యాప్తంగా నిషేధం విధించాలని రాజ స్థాన్‌లోని అజ్మీర్ షరీఫ్ దర్గా మత గురువు సయ్యద్ సర్వర్ చిస్తీ కేంద్రాన్ని కోరారు. హిందూ సమాజానికి

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# బీజేపీకి డీఎంకేతో కొత్త రాజకీయ బంధం ?

దక్షిణాదిన అతి పురాతన ప్రాంతీయ పార్టీగా డీఎంకేకు పేరుంది. డీఎంకే 1964లో తమిళనాడు అసెంబ్లీలో ప్రవేశించి ప్రతిపక్ష స్థానాన్ని అందుకుంది. అయితే అంతకు ముందే 1940 దశకం నుంచి దాని చరిత్ర ఉంది. ఏ విధంగా చూసుకున్నా దశాబ్దాల చరిత్ర కలిగిన పార్టీ అది. ఇక బీజేపీ కూడా జనసంఘ్ కాలం నాటిది. ఈ రెండు పార్టీల కలయిక సాధ్యమేనా అన్నది ఇపుడు చర్చ. ఎందుకంటే తమిళనాడులో కాంగ్రెస్ తో డీఎంకే దూరం జరిగింది. పార్లమెంట్ లో కూడా తమకు ఇండియా కూటమి నుంచి వేరు చేస్తూ ప్రత్యేక సీటింగ్ ఇవ్వాలని లోక్ సభ స్పీకర్ కి కనిమొళి లేఖ రాశారు ఇవన్నీ జరుగుతున్న నేపథ్యంలో కేంద్రంలో బీజేపీకి సరికొత్త ఆశలు పుట్టుకుని వస్తున్నాయని అంటున్నారు. డీఎంకేని తమ వైపు తిప్పుకోవాలన్నదే ఆ ఆశలకు కారణంగా ఉంది.

**ఎన్డీఏతో పాత స్నేహం :**

డీఎంకేకు ఎన్డీయేతో గతంలో స్నేహం ఉంది. వాజ్ పేయ్ ప్రభుత్వంలో డీఎంకే మంత్రులు కూడా ఉండేవారు. అలా బీజేపీతో డీఎంకేకు పూర్వ పరిచయాలు స్నేహాలు ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు. అయితే ఆ తరువాత కాలంలో డీఎంకే కాంగ్రెస్ కి చేరువ అయింది. జయలలిత బీజేపీ వైపు వచ్చారు అలా జయలలిత నాయకత్వంలోని అన్నాడీఎంకేతో తో బీజేపీ బంధం దశాబ్దాలుగా కొనసాగింది. అన్నాడీఎంకేతో 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల దాకా కూడా ఆ మైత్రి ఉంటూ వచ్చింది. ఇపుడు చూస్తే తమిళనాడులో అన్నా డీఎంకే అస్తిత్వం పూర్తిగా దెబ్బ తినేలా ఉంది. దాంతో బీజేపీ డీఎంకే వైపు చూస్తోంది అని అంటున్నారు.

**ముందు చూపుతోనే :**

డీఈంకేకి పార్లమెంట్ లో పెద్ద సంఖ్యలో ఎంపీలు ఉన్నారు. లోక్ సభలో అయితే 22 మంది సభ్యులు ఉన్నారు. ఇపుడు బీజేపీకి కీలకమైన బిల్లులను ఆమోదించుకోవాలంటే సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. ఆ మ్యాజిక్ నంబర్ 352 గా ఉంది. కానీ ఏప్రిల్ లో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం లోక్ సభలో డీలిమిటేషన్ బిల్లు ప్రవేశపెడితే వచ్చిన ఓట్లు 298 గా ఉంది. దాంతో డీఎంకే లాంటి పార్టీలను మద్దతుగా తెచ్చుకుంటే సులువుగా బిల్లులను పాస్ చేసుకోవచ్చు అన్నది కూడా బీజేపీలో ఉన్న ముందు చూపు వ్యూహంగా చెబుతున్నారు. పైగా వచ్చే ఏడారి రాష్ట్రపతి ఎన్నికలు కూడా ఉన్నాయి. ఆ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్ధి గెలవాలి అంటే డీఎంకే లాంటి పార్టీల సహకారం తప్పనిసరి. మరి ఇవన్నీ బీజేపీ ఆలోచిస్తూ డీఎంకే వైపు చూస్తోంది. అయితే ఇది ఏ మేరకు నెరవేరుతుంది అన్నది కూడా మరో కీలక చర్చ.

**సిద్ధాంత పోరాటం :**

డీఎంకేది ద్రవిడ పోరాటం సనాతన ధర్మం మీద ఆ పార్టీ నిప్పులు చెరుగుతుంది. అదే విధంగా హిందీని వ్యతిరేకిస్తుంది. బీజేపీ హిందూత్వ పోకడలను నిలదీస్తుంది. డీలిమిటేషన్ తో దక్షిణాదికి తీరని అన్యాయం జరుగుతోంది అని ఎలుగెత్తి మాట్లాడిందే స్టాలిన్. మరి ఆ పార్టీ బీజేపీతో కలిస్తే జనాల నుంచి వచ్చే ప్రతిస్పందన ఎంత ఘాటుగా ఉంటుందో కూడా ఆలోచించలేని వారు డీఎంకే నాయకులు కారని అంటున్నారు. అయితే రాజకీయాల్లో ఎపుడూ టైం, టైమింగ్ చాలా ముఖ్యం. జనాలను కన్వీన్స్ చేయడమూ దానిని బట్టే ఉంటుంది. తమిళనాడులో ఓటమి పాలు అయిన డీఎంకేకి ఇపుడు ఒక అండ దండ కావాలని అంటున్నారు. విజయ్ ప్రభుత్వం ఆరు నెలలలో కూలుతుందని స్టాలిన్ పదే పదే అంటున్నా ఆశలు నెరవేరేది ఏ మాత్రం అన్నది ఒక ప్రశ్న. ఇక కేంద్ర పెద్దల సాయం సహకారం ఉంటే తమిళనాడులో తన పార్టీని మళ్ళీ ముందుకు తీసుకుని వెళ్లవచ్చు అన్నది కూడా ఉంటుంది. విజయ్ కనుక బలపడితే అన్నాడీఎంకే కి మాత్రమే కాదు, డీఎంకేకీ ప్రమాదమే అన్నది తెలియని వారు స్టాలిన్ కారని అంటున్నారు. మొత్తానికి బీజేపీకి అవసరాలు ఉన్నాయి. డీఎంకేకి అనివార్యతలు ఉన్నాయి. ఈ రెండూ ఎక్కడో ఒకచోట కలవకపోతాయా అన్నదే చర్చ. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

# మంచోడినంటూ జగన్ సెల్ఫ్ సర్టిఫికెట్లు ఇచ్చుకుంటున్నాడు

- మొదటి పేజి తరువాయి

జగన్ చరిత్ర రాష్ట్రంలో నిక్కరు వేసుకునే పిల్లాడిని అడిగినా చెబుతాడు. అలాంటి సున్నితమైన విషయంలోనూ పచ్చి అబద్ధాలతో పబ్బం గడుపుకుంటున్నారు" అని మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లోకి నేరమయ, ఫ్యాక్షన్ సంస్కృతిని ప్రవేశపెట్టిందే వైఎస్ కుటుంబమని పయ్యావుల ఆరోపించారు. "కేవలం కొన్ని వర్గాలకే పరిమితమైన కక్షలను వ్యవస్థీకృతం చేసి రాజకీయాల్లోకి తెచ్చిన ఘనత జగన్ తాత రాజారెడ్డిది. 1989లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాయలసీమలో ఫ్యాక్షనిజానికి అధికార అండదండలు లభించాయి. పులివెందుల నియోజకవర్గంలోని పార్నపల్లి గ్రామంలో టీడీపీకి మెజార్టీ వచ్చిందన్న ఒకే ఒక్క కారణంతో, ఆ గ్రామ నేతల ఇళ్లకు డ్రిల్లింగ్ చేసి డైనమైట్లతో పేల్చివేసిన భయానక చరిత్ర వారిది. ఈ ఘటనను రాయలసీమ ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదు. ప్రత్యర్థులపై దాడి చేయించి, తాము వేరే ప్రాంతంలో ఉన్నట్టుగా ఎలిబీ సృష్టించుకునే కొత్త నేర సంస్కృతి వారిదే. పులివెందులలో రాజారెడ్డి హయాంలో సాగిన అరాచకాలు, హత్యారాజకీయాలపై త్వరలోనే సమగ్ర ఆధారాలతో ఒక పుస్తకాన్ని తీసుకువస్తాం" అని పయ్యావుల ప్రకటించారు.

**నాడు విధ్వంసం.. నేడు నిర్మాణం**

జగన్ ఐదేళ్ల పాలనలో ప్రతి వ్యవస్థ, ప్రతి రంగం, ప్రతి ప్రాంతంపైనా గొడ్డలివేటు వేశారని, అందుకే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని 'గొడ్డలి పార్టీ' అనాల్సి వస్తోందని పయ్యావుల విమర్శించారు. "ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు సీఎం అయ్యాకే రాయలసీమలో ఫ్యాక్షనిజం అంతమైంది. జగన్ తన పాలనలో పరిశ్రమలను తరిమేసి యువత భవిష్యత్తును అంధకారం చేశారు. అచ్చెన్నాయుడి నుంచి చంద్రబాబు దాకా అరెస్టులతో రాష్ట్రంలో భయోత్పాతాన్ని సృష్టించారు. నాడు జగన్ పొక్లెయిన్లను విధ్వంసానికి వాడితే, నేడు కూటమి ప్రభుత్వం అదే పొక్లెయిన్లను రాష్ట్ర పునర్నిర్మాణానికి వినియోగిస్తోంది. సుమారు 800 పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శరవేగంగా అడుగులు వేస్తున్నాం. యువత వైఎస్ ఫ్యామిలీ విధ్వంసకర చరిత్రను తెలుసుకోవాలి," అని పిలుపునిచ్చారు.

**తండ్రినే ముద్దాయిని చేసిన ఘనత జగన్‌ది**

వైఎస్ రాజశేఖర్ రెడ్డిని కోర్టు కేసుల్లో ముద్దాయిగా మార్చింది స్వయంగా జగనేనని, ఈ నిజాన్ని ఉండవల్లి అరుణ్ కుమార్ కూడా చెప్పారని పయ్యావుల గుర్తుచేశారు. "నాడు వైఎస్సార్‌ను కోర్టులో ముద్దాయిగా చేర్చిన లాయర్ పొన్నవోలు సుధాకర్ రెడ్డికి జగన్ తన ప్రభుత్వంలో ఉన్నత పదవి ఇచ్చి సత్కరించారు. వైఎస్సార్ మరణం వెనుక రిలయన్స్ హస్తం ఉందని ఆరోపించి, ఆ తర్వాత అదే సంస్థకు చెందిన వ్యక్తికి రాజ్యసభ సీటు ఎలా ఇచ్చారు? వైఎస్ మరణం వెనుక జగన్ పాత్ర ఉందని మంత్రిగా ఉన్నప్పుడు బొత్స సత్యనారాయణ అన్నారు, దానికి జగన్ సమాధానం చెప్పగలరా?" అని పయ్యావుల ప్రశ్నించారు. వైఎస్సార్ పాదయాత్రలో అస్వస్థతకు గురైతే తల్లి విజయమ్మ పరామర్శించారు గానీ జగన్ వెళ్లలేదని, వివేకాను చంపిందెవరో ఆయన కుమార్తె సునీత చెబుతుంటే జగన్ ఎందుకు ఉలిక్కిపడుతున్నారని నిలదీశారు. నేరం చేయడమే నైజంగా మార్చుకున్న గొడ్డలి పార్టీ సమాజానికి అత్యంత హానికరమని ఆయన హెచ్చరించారు.

# తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్‌లో "ఆది" రాజ్యం..?

- "బాదంపప్పు" కనుసన్నల్లో నడుస్తున్న ఐడి పార్టీ దందాలు..?
- "ఆది" అండతో సెటిల్మెంట్ల సామ్రాజ్యం..?
- "ఐడి పార్టీ" తిమింగలాలుగా వినిపిస్తున్న ఆర్.ఎం.డి.వి ప్రసాద్, జి. శ్రీను పేర్లు..!
- స్టేషన్ పేరు చెప్పి బెదిరింపులు, వసూళ్లు జరుగుతున్నాయా..?
- ఏసీబీ రైడ్ తర్వాత మంత్రిని కలిసిన "ఆది అండ్ కో"..?
- బాధితుల చేతిలో ఆడియోలు, వీడియోలు, వాట్సాప్ చాట్లు..!
- పోలీస్ ఉన్నతాధికారులు స్పందిస్తారా..?

**"రక్షక భట నిలయం"గా ఉండాల్సిన పోలీస్ స్టేషన్.. అక్రమ సెటిల్మెంట్లు, బ్లాక్‌మెయిలింగ్‌లు, ఐడి పార్టీ దందాలకు కేంద్రబిందువుగా మారిందా..? తాడేపల్లిగూడెంలో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్..! "ఆది" అండతో "బాదంపప్పు" నెట్వర్క్ రెచ్చిపోతోందా..? పోలీస్ స్టేషన్ పేరుతో బాధితులను బెదిరిస్తూ కోట్ల దందా నడుస్తోందనే ఆరోపణలు సంచలనం రేపుతున్నాయి..!**

**ఎడిటర్, పెన్ పవర్ భీమవరం / తాడేపల్లిగూడెం, మే 22:**




తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్ పేరు ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సాధారణ ప్రజలకు రక్షణ కల్పించాల్సిన కొందరు పోలీసు సిబ్బంది.. "ఎల్లో యూట్యూబర్స్ మాఫియా", సెటిల్మెంట్ గ్యాంగ్‌లతో చేతులు కలిపి, "ఐడి పార్టీ" కానిస్టేబుళ్ల అక్రమ దందాలకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి.

స్థానికంగా "బాదంపప్పు"గా పిలవబడుతున్న చిన్న బాస్ నేతృత్వంలో సాగుతున్న ఈ నెట్వర్క్ వెనుక "ఆది" అనే బిగ్ బాస్ పాత్రపై ఇప్పుడు తీవ్ర చర్చ జరుగుతోంది.

**"ఆది – అంతం అంతా తానే నడిపిస్తున్నాడా..?"**

అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి.

"ఆది" ఎవరు..?

స్టేషన్‌లోని ప్రతి అక్రమానికి మూలం.. ఆది నేనా..?

పట్టణంలో ఎక్కడ సెటిల్మెంట్ జరిగినా, ఎక్కడైనా బ్లాక్‌మెయిల్ వ్యవహారం బయటపడినా.. చివరకు ఆ వ్యవహారం "ఆది" దగ్గరే ముగుస్తుందనే ప్రచారం బలంగా వినిపిస్తోంది.

వ్యాపారులు, హోటల్ యాజమాన్యాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, రియల్ ఎస్టేట్ వివాదాలు.. ఇలా ఏ సమస్య వచ్చినా "స్టేషన్ పేరు" చెప్పి ఒత్తిడి తెచ్చి సెటిల్మెంట్లు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**"ఐడి పార్టీ" పేరుతో నడుస్తున్న దందా..?**

తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో "ఐడి పార్టీ" పేరుతో కొందరు వ్యక్తులు అధికారులతో ఉన్న సంబంధాలను అడ్డంగా ఉపయోగించుకుని ప్రజలను భయపెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

స్టేషన్ కానిస్టేబుల్ చైతన్యతో పాటు ఈ వ్యవహారాల్లో ఇప్పుడు రెండు పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి:

ఆర్.ఎం.డి.వి ప్రసాద్ (మోహన్)

జి. శ్రీను

స్థానికంగా వీరిని "ఐడి పార్టీ తిమింగలాలు"గా పిలుస్తున్నారని విశ్వసనీయ సమాచారం. పోలీస్ బాస్ పరిచయాలను ఉపయోగించుకుని సెటిల్మెంట్లు, వసూళ్లు, బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

**పోలీస్ స్టేషన్ పాత్రలపై తీవ్ర అనుమానాలు..?**

తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్సై, కానిస్టేబుళ్ల పాత్రపై ప్రజలు అంతులేని ప్రశ్నలు వేస్తున్నారు.

వాటికైనా శాఖలో ఉన్నతాధికారులు స్పందిస్తారో లేదో వేచి చూడాల్సిందే..?

**ఏసీబీ రైడ్ తర్వాత మంత్రిని ఎందుకు కలిశారు..?**

పది రోజుల క్రితం జరిగిన ఏసీబీ రైడ్ అనంతరం "ఆది అండ్ కో" అత్యంత రహస్యంగా ఓ మంత్రిని కలిసినట్లు ప్రచారం జరుగుతోంది. కొందరు కూటమి నాయకుల సహకారంతో రాష్ట్ర రాజధానికి వెళ్లి, "ఈ గండం నుంచి గట్టెక్కించాలని" వేడుకున్నట్లు విశ్వసనీయ సమాచారం వినిపిస్తోంది.

ఆ మంత్రి అభయం ఇచ్చాడా లేదా అన్నది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

**బాధితుల ఆరోపణలు ఏమంటున్నాయి..?**

ఈ మొత్తం వ్యవహారంలో కొందరు పోలీసు అధికారులు, టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఎల్లో యూట్యూబర్ల పేర్లు కూడా బాధితుల వాంగ్మూలాల్లో వినిపిస్తున్నాయి.

బాధితులు చేస్తున్న ప్రధాన
ఆరోపణలు ఏంటంటే
ఫిర్యాదులను పక్కదారి పట్టించడం
బాధితులను స్టేషన్‌కు పిలిచి ఒత్తిడి తేవడం
సెటిల్మెంట్లకు మధ్యవర్తిత్వం చేయడం
"స్టేషన్ పేరు"తో బెదిరించడం

ఈ ఆరోపణలతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

"కంచె చేనును మేస్తే.. ఇక మాగోడు ఎవరికి చెప్పుకోవాలి..?" అంటూ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని సమాచారం.

**"పెన్ పవర్" చేతికి చేరిన కీలక ఆధారాలు..!**

ఈ అక్రమాలపై ఇప్పటికే పలువురు బాధితులు "పెన్ పవర్" కార్యాలయానికి ఫిర్యాదులు, ఆడియో రికార్డింగులు, వీడియో క్లిప్పులు, వాట్సాప్ చాట్లు, ఫోటోలు, డాక్యుమెంట్లు తదితర ఆధారాలు పంపించినట్లు సమాచారం.

శనివారం సాయంత్రం నాటికి మొత్తం 27 మంది బాధితులు తమ వాంగ్మూలాలు, పూర్తి ఆధారాలు పెన్ పవర్ కార్యాలయంకు అందజేశారు...

ప్రతి బాధితుడు / బాధితురాలి ఫిర్యాదును ఒక్కో ఎపిసోడ్‌గా ప్రచురిస్తాం...!

**లోకాయుక్తను ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్న బాధితులు..?**

ఈ ఆధారాలతో త్వరలోనే పోలీస్ ఉన్నతాధికారులను, లోకాయుక్త వంటి న్యాయ వేదికలను ఆశ్రయించేందుకు బాధితులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

**ఉన్నతాధికారులు స్పందిస్తారా..?**

తాడేపల్లిగూడెం టౌన్ పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్న ఈ ఆరోపణలు ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి.

పోలీస్ ముసుగులో నడుస్తున్న సెటిల్మెంట్ దందాలు, ఐడి పార్టీ ముఠాలు, గంజాయి లింకులు, అధికారుల అండదండలపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ఎపిసోడ్ - 11**

**ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే.. అతనికి భార్య పిల్లలు ఉన్నప్పుడు...**
**సాధారణంగా ఫ్యామిలీ సర్టిఫికెట్ ఎవరికి ఇస్తారు..? భార్య పిల్లలకే.. కదా..!**
**కానీ తాడేపల్లిగూడెంలో కథ వేరుగా నడిచిందా..?**
**"బాదంపప్పు" అనే కింగ్ మేకర్..**
**"చిలక్కొట్టుడు" ఎమ్మార్వో సునీల్‌తో కలిసి..**
**మృతుడి ఫ్యామిలీ కి ఇవ్వవలసిన ఫ్యామిలీ సర్టిఫికెట్ ను చెల్లెలికి ఎలా ఇప్పించాడు..?**
**ఎమ్మార్వో సునీల్ -- ఎస్సై "బాదంపప్పు" కలిసి నడిపించినట్లు ఆరోపణలు వినిపిస్తున్న "ఫేక్ ఫ్యామిలీ సర్టిఫికెట్" కథ ఏమిటి..?**
**దాని వెనుక ఉన్న డీల్ ఎంత..?**
**చదువుతూనే ఉండండి... "పెన్ పవర్"**

# రాజమండ్రిలో పవన్ టూర్... రేపు పడవ ప్రయాణం!

- మొదటి పేజి తరువాయి

రేపు సాయంత్రం ఆయన రాజమహేంద్రవరానికి చేరుకుని రాత్రి అక్కడే బస చేయనున్నారు.

సోమవారం ఉదయం పుష్కర్ ఘాట్ నుంచి కోటిలింగాల ఘాట్ వరకు పడవలో ప్రయాణించి పుష్కరాలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలిస్తారు. అనంతరం రాజమహేంద్రవరం కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధిలతో సమావేశమవుతారు. పవన్ కల్యాణ్ పర్యటన నేపథ్యంలో, ఈ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఈరోజు మంత్రి కందుల దుర్గేశ్, కలెక్టర్ కీర్తి చేకూరి పరిశీలించారు. అనంతరం మంత్రి దుర్గేశ్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.

గోదావరి పుష్కరాలకు తరలివచ్చే భక్తులకు పూర్తి భద్రత కల్పిస్తామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కాలుష్యరహిత పుష్కరాల నిర్వహణకు చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు.

# ఆవును జాతీయ జంతువుగా ప్రకటించండి

- మొదటి పేజి తరువాయి

ఆవులు పరమ పవిత్రమైనవని, హిందువులకు అత్యంత ప్రీతిపాత్రమైన గోవులను రాజ్యాంగపరంగా రక్షించాలని ఆయన చెప్పారు. ఆవును జాతీయ జంతువుగా ప్రకటించే చట్టాన్ని తీసుకురావడానికి పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి చిస్తీ విజ్ఞప్తి చేశారు. ఈ బిల్లుకు ఎవరు మద్దతు ఇస్తున్నారో, ఎవరు వ్యతిరేకిస్తున్నారో గమనించడం ఎంతో ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సున్నితమైన అంశం.. రాజకీయాలకు అతీతంగా ఉండాలని, మత సామరస్య కోణంలో చూడాలని ఆయన చెప్పారు. ఈ చర్యను ముస్లింలు స్వాగతిస్తారని కూడా ఆయన చెప్పుకొచ్చారు. పశువులను వదిలివేయడంపై కఠినమైన చట్టాలు చేయాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. ఆవులు పాలు ఇవ్వడం ఆపేసిన తర్వాత.. ఆవులను రోడ్లపైకి వదిలేస్తున్నారని.. అవి ప్లాస్టిక్?ను, చెత్తను తింటున్నాయని ఆయన గుర్తుచేశారు. గోవధకు పాల్పడ్డారనే అనుమానంతో ముస్లింలపై మూక దాడులు జరుగుతున్న ఘటనలపై కూడా చిస్తీ ఆందోళన వ్యక్తం చేశారు.

బీఫ్ ఎగుమతులపై దేశవ్యాప్త నిషేధం విధించాలని డిమాండ్ చేశార

౧. దశాబ్దానికి పైగా కేంద్రంలో అధికారంలో ఉన్నప్పటికీ గో సంరక్షణ విషయంలో కఠినమైన చట్టాలను తీసుకురాలేదని బీజేపీని ఆయన విమర్శించారు. గోవును జాతీయ జంతువుగా ప్రకటించి, రక్షణ కల్పించాలని గో సమ్మాన్ ఆహ్వాన్ అభియాన్ సంస్థ కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

# లండన్ వెళ్లొచ్చినా సైకో తత్వం పోలేదు

- మొదటి పేజి తరువాయి

వచ్చాయని గర్వంగా చెప్పుకున్న వ్యక్తి గొడ్డలి పార్టీ అధ్యక్షుడు అని ఆయన విమర్శించారు. తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అధికారాన్ని అడ్డుపెట్టుకుని తన వ్యాపారానికి అడ్డొచ్చిన పరిటాల రవితో సహా ఎంతోమందిని హతమార్చిన చరిత్ర ఆయనదని అనగాని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీలపై అరాచకాలు చేసి, హత్యలు చేసి వారిపై దొంగతనం కేసులు పెట్టించిన చరిత్ర వాళ్లదని దుయ్యబట్టారు. గత ఐదేళ్ల పాలనలో చంద్రయ్య లాంటి పార్టీ విధేయులను కూడా పార్టీ మారమని గొంతుకోసి చంపారని, అమర్‌నాథ్ గౌడ్, సుధాకర్ వంటి ఎందరో బలైపోయారని గుర్తుచేశారు. ఈ సైకో చేసిన అరాచకాలను రాష్ట్ర ప్రజలు కళ్లారా చూశారని అన్నారు. కుటుంబ సభ్యుల విషయంలోనూ ఆయన వైఖరి దారుణంగా ఉందని అనగాని అన్నారు. ఆస్తి కోసం కన్నతల్లినీ, చెల్లినీ తరిమేసిన వ్యక్తిత్వం ఆయనదని, అందుకే ఆయన సోదరి సునీత ఆవేదన చెందుతున్నారని తెలిపారు. సొంత బాబాయ్ హత్య కేసులో సీబీఐ విచారణకు వస్తే, తన బంధువైన ఎంపీని కాపాడటం కోసం అధికారులపైనే దాడులు చేసి తరిమేశారని ఆరోపించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి బాబాయ్‌ని చంపిన వ్యక్తిని కనిపెట్టలేకపో యారా? అసలు ఎవరు చంపారో ఆయనకు తెలియదా? అని ప్రశ్నించారు. ప్రజలను తప్పుదోవ పట్టిద్దామనుకుంటే నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరని స్పష్టం చేశారు. డబ్బు కోసం ఎలాంటి నీచమైన

పని అయినా చేసే చరిత్ర ఉన్న కుటుంబం వారిదని, సొంత నాయకులకే నమ్మకం లేకపోవడంతో పార్టీ 11 సీట్లకు పడిపోయిందని, ఇప్పుడు ఆ 11 కూడా గెలిచే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. "నీకేమో ఊరికో ప్యాలెస్‌లు కట్టుకున్నావు. రాష్ట్రానికి రాజధాని వద్దా? 'మావిగన్' పేరు చెబితే చిన్నపిల్లలు కూడా నవ్వుతున్నారు. లండన్ వెళ్లి మందులు వేసుకున్నా నీ సైకో తత్వం, మెంటల్ పోయినట్లు లేదు" అని అనగాని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రం సుభిక్షంగా ఉందని, పెట్టుబడులు వస్తున్నాయని, యువతకు ఉద్యోగాలు లభిస్తున్నాయని, ప్రజలు ఆనందంగా ఉన్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.

# భవిష్యత్తులో యుద్ధాలు ఇలా ఉంటాయి

భవిష్యత్తులో జరిగే యుద్ధాలు కేవలం భూమి, సముద్రం, ఆకాశానికే పరిమితం కావని, వాటితో పాటు సైబర్‌స్పేస్, కాగ్నిటివ్ (జ్ఞాన) రంగాల్లోనూ జరుగుతాయని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. శనివారం మహారాష్ట్రలోని షిర్డీలో ఎన్‌ఐబీఈ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆధునిక యుద్ధాలు సంప్రదాయ బలగాలపై మాత్రమే ఆధారపడి ఉండవని జనరల్ చౌహాన్ అన్నారు. కృత్రిమ మేధ (ఏఐ), రోబోటిక్స్, డ్రోన్లు, సైబర్ వ్యవస్థల వంటి అధునాతన సాంకేతికతలు భవిష్యత్ యుద్ధ క్షేత్రాన్ని నిర్దేశిస్తాయని వివరించారు. "యుద్ధభూమి ఇకపై భౌగోళిక సరిహద్దులకే పరిమితం కాదు. సమాచార నెట్‌వర్క్‌లు, డిజిటల్ వ్యవస్థలు కూడా అందులో భాగమే" అని ఆయన తెలిపారు. సాంకేతిక ఆవిష్కరణ, వేగవంతమైన అనుసరణ సామర్థ్యమే భవిష్యత్ ఘర్షణల్లో వ్యూహాత్మక ప్రయోజనాన్ని అందిస్తాయని పేర్కొన్నారు.

ఇప్పటివరకు షిర్డీ విశ్వాసానికి, ఆధ్యాత్మికతకు ప్రసిద్ధి చెందిందని, నేటి నుంచి రక్షణ తయారీ, పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక ఆవిష్కరణలకు కూడా కేంద్రంగా గుర్తింపు పొందుతుందని జనరల్ చౌహాన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది విశ్వాసం, భవిష్యత్ సాంకేతికతల అద్భుతమైన కలయిక అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా దేశీయ రక్షణ తయారీ రంగం గణనీయమైన వృద్ధిని సాధించిందని సీడీఎస్ గుర్తుచేశారు. ప్రస్తుతం దేశీయ రక్షణ ఉత్పత్తి విలువ సుమారు రూ.1.27 లక్షల కోట్లకు చేరగా, రక్షణ ఎగుమతులు రూ.38,000 కోట్లు దాటాయని వెల్లడించారు. 100కు పైగా దేశాలకు భారత రక్షణ ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నాయని తెలిపారు. 'వికసిత్ భారత్' నిర్మాణంలో యువ ఇంజనీర్లు, ఆవిష్కర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కూడా పాల్గొన్నారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా। తిరుపతి జిల్లా। చిత్తూరు జిల్లా। వై.ఎస్.ఆర్. కడప జిల్లా।

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..

- కావలి నియోజకవర్గ మత్స్యకారులకు రూ.48.33 లక్షల విలువైన బోట్లు,వలలు, ఇంజిన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి..
- మత్స్యకారుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ- ఎమ్మెల్యే ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి







కావలి పెన్ పవర్( స్టాప్ రిపోర్టర్ ) మే :23 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కలిసి మత్స్యకారుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న 'ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన' పథకం ద్వారా కావలి నియోజకవర్గ మత్స్యకారులకు శనివారం భారీ స్థాయిలో సబ్సిడీపై మత్స్య పరికరాలను పంపిణీ చేశారు. కావలి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారులు, పార్టీ నాయకులతో కలిసి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి 35 మంది లబ్ధిదారులకు బోటులు, వలలు, ఇంజిన్లను అందజేశారు. కావలి రూరల్ మండల పరిధిలోని తుమ్మలపెంట, అన్నగారిపాలెం, చెన్నాయిపాలెం గ్రామాలకు చెందిన మత్స్యకారులకు మొత్తం రూ.48,33,400 విలువైన పరికరాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మత్స్యకారుల అభివృద్ధి మరియు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. సముద్రంపై ఆధారపడి జీవించే కుటుంబాలకు అవసరమైన వసతులు, ఆధునిక పరికరాలు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే ఈనెల 19వ తేదీన "మత్స్యకారుల సేవలో" కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుమ్మలపెంట గ్రామానికి విచ్చేసిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఒక్క పిలుపుతో స్పందించి కావలి నియోజకవర్గంలో ఉన్న వేలాది మంది మత్స్యకార కుటుంబాలు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేశారని తెలిపారు. మత్స్యకారుల ఐక్యత, ప్రభుత్వంపై వారు ఉంచిన విశ్వాసం చూసి ఎంతో ఆనందం కలిగిందని అన్నారు."మే 19వ తేదీ నా జీవితంలోమత్స్యకారుల జీవితాల్లో ఎప్పటికీ మర్చిపోలేని రోజుగా నిలిచిపోతుంది. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా పనిచేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మత్స్యకారుల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని సబ్సిడీపై బోటులు, వలలు, ఇంజిన్లు వంటి పరికరాలను అందిస్తున్నారు. ప్రతి మత్స్యకార కుటుంబం స్థానికంగానే అభివృద్ధి చెందాలి. యువత ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా తమ గ్రామాల్లోనే ఆదాయం పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు..సముద్రాన్ని నమ్ముకుని జీవిస్తున్న మత్స్యకారులు ఎంతో కష్టపడే వర్గమని, వారి శ్రమ వల్లే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తోడ్పాటు అందుతోందని పేర్కొన్నారు. వర్షం, గాలి, అలలను ఎదుర్కొంటూ కుటుంబాల భవిష్యత్తు కోసం సముద్రంలో వేట సాగించే మత్స్యకారుల జీవితం నిజంగా సాహసోపేతమని కొనియాడారు. మత్స్యకార యువత ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుని మరింత అభివృద్ధి చెందాలని, సముద్ర వేటలో కొత్త పద్ధతులు అవలంబించి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. కావలి నియోజకవర్గంలో ఉన్న తీర గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. మత్స్యకారుల కుటుంబాల సంక్షేమం కోసం విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఎమ్మెల్యేగా తాను ఎల్లప్పుడూ మత్స్యకారులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా మత్స్య శాఖ సంయుక్త సంచాలకులు ఆఫ్ జాయింట్ ఫిషరీస్ మరియు మత్స్యకార అధికారి డాక్టర్ కే. శాంతి,నెల్లూరు మత్స్య అభివృద్ధి అధికారి (ఎఫ్ డి ఓ)కె. సంజయ్ స్టీఫెన్, కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్,కావలి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మాజీ సోమశిల చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు, టిడిపి నాయకులు బాల గురుస్వామి, తిరువీధి ప్రసాద్,హజరత్, కిరణ్, రమణ,అధికారులు,పార్టీ నాయకులు,లబ్ధిదారులు, మత్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# జీవవైవిధ్యం...మానవాళికి రక్షణ కవచం

## జీవవైవిధ్యం మానవాళికి రక్షణ కవచమని విజ్ఞాన రత్న పురస్కార గ్రహీత గండికోట సుధీర్ కుమార్ అన్నారు.



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ మే 23. బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ శాఖా గ్రంధాలయంలో శనివారం అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిమానీ నదాలు, మడ అడవులు, ప్రకృతిని పరిరక్షించుకోవడం ద్వారా జీవవైవిధ్యం సాధ్యమన్నారు. అన్ని రకాల పక్షులు జంతువులు, సంరక్షించుకోవడం ద్వారా పుడమిని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. వడగాడ్పులు, కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ వంటి వాతావరణ సమస్యలకు జీవవైవిధ్యం లోపించడమే కారణమన్నారు. భూగర్భ జలమట్టం పెరగడం, సకాలంలో వర్షాలు కురవడం, తక్కువ సమయంలో అధిక వర్షపాతం నమోదవడం వంటి చర్యలకు మానవాళి ప్రకృతిని నష్టపరచడమేనని తెలిపారు. విద్యార్థులకు జీవవైవిధ్యంపై పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ పాలనాధికారి అల్లాడి నరసింహారావు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బావిలోకి దూకి విద్యార్థి ఆత్మహత్య.

## ద్విచక్ర వాహనాన్ని తల్లిదండ్రులు కొనివ్వలేదని విద్యార్థి ఘాతకం.

## నడుముకు రాయి కట్టుకొని బావిలోకి దూకిన విద్యార్థి.



తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,మే 23. చంద్రగిరిలో నివాసముంటున్న దంపతులకు ఓ కుమార్తె ఓ కుమారుడు సంతానం. కొంతకాలం క్రితం భర్త చనిపోగా మరో కొంతకాలానికి కుమార్తె దుర్మరణం. ఒక్కగానొక్క కుమారుడిని అల్లారుముద్దుగా పెంచిన తల్లి కుటుంబ పోషణ నిమిత్తం విదేశాల కెళ్ళింది. అయితే ఈమధ్య కొంతకాలం క్రితం వచ్చి కుమారుడికి ఓ ఐఫోన్ కొనిచ్చింది. మరోసారి దుబాయ్ కి వెళ్ళిపోయింది. ఐతే ద్విచక్ర వాహనం తీసివ్వలేదని క్షణికావేశంతో ఆ విద్యార్థి బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. చంద్రగిరి పాతపేటకు దిగువ వీధికి చెందిన చెందిన ధనుంజయ రాజు, ముని కుమారిలు నివాసం ఉంటున్నారు. ఏడేళ్ల క్రితం ధనుంజయ రాజు ఆనారోగ్యంతో మతి చెందాడు. దీంతో ముని కుమారి బతుకుదెరువు కోసం కువైట్‌కు వలస వెళ్లి, ఆమె కుమారుడు ఆకాష్(19)ను తన తల్లిదండ్రులైన మునికష్ణమరాజు, సావిత్రమ్మకు అప్పగించింది. అమ్మమ్మ సావిత్రమ్మ వద్ద ఆకాష్ ఉంటూ ఇటీవల ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో కొద్ది రోజుల క్రితం తన తల్లికి ఫోన్ చేసి నగదు అడిగాడు. ఆమె నగదును పంపించడంతో ఆకాష్ బంగారు బ్రేస్ లైట్, సెల్‌ఫోన్ కొనుగోలు చేశాడు. అయితే కొద్ది రోజులుగా ఆకాష్ ప్రవర్తనలో మార్పు రావడంతో ముని కుమారి ఫోన్ చేసి మందలించింది. చెడు తిరుగుడ్లు తిరుగుతున్నాడని, మద్యం అలవాటు చేసుకున్నట్లు తెలియడంతో కుటుంబ సభ్యులు ఆకాష్‌కు డబ్బులు ఇవ్వడం తగ్గించారు. ఈ క్రమంలో ఆకాష్ తనకు ద్విచక్ర వాహనం కొనివ్వాలంటూ గత కొద్ది రోజులుగా తల్లిపై ఒత్తిడి చేస్తూ వస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే కొద్ది రోజులు సమయం కావాలని, తప్పకుండా కొనిస్తానంటూ తల్లి మీనా కుమారి చెబుతూ వస్తోంది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి 9 గంటల వరకు తన స్నేహితులతో గడిపిన ఆకాష్, అక్కడ నుంచి చంద్రగిరి కోట సమీపంలోని ఓ బావి వద్దకు చేరుకుని తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తన స్నేహితులకు ఫోటోలను షేర్ చేశాడు. ఆపై నడుమకు బండరాయిని కట్టుకుని బావిలోకి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆకాష్ స్నేహితులు ఫోటోలను కుటుంబ సభ్యులకు పంపించడంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ రవిప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. బావి ఒడ్డున ఆకాష్‌కు చెందిన చెప్పులు, కళ్లజోడును గుర్తించారు. గజ ఈతగాళ్ల సాయంతో పోలీసులు తెల్లవారిజాము వరకు బావిలో గాలించిన ఫలితం లేకుండా పోయింది. శనివారం ఉదయం ఫైర్ అధికారుల సాయంతో మరోసారి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. పాతాళభైరవి సాయంతో ఆకాష్ మతదేహాన్ని గుర్తించి, బయటకు వెలికి తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. ఆకాష్ తాత మునికష్ణమరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి ప్రకాష్ రెడ్డి తెలిపారు.

# పారిశుధ్యం మరియు ప్రజారోగ్యంపై శ్రద్ధ వహిస్తున్నాం



పలమనేరు,పెన్ పవర్,మే 23, పారిశుధ్యం మరియు ప్రజారోగ్యంపై శ్రద్ధ వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి స్పష్టం చేశారు.స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్రలో భాగంగా పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాన్ని పట్టణంలోని కూరగాయల మార్కెట్ మరియు పెద్దచెరువు పరిసర ప్రాంతాలలో నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వము పారిశుధ్యం మరియు ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని మరియు ప్రజల ఆరోగ్య ప్రమాణాల విషయమై మరింత కృషి చేస్తుందన్నారు.ప్రజల మరియు స్వచ్ఛంద సంస్థలు స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యములో పారిశుధ్య నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రజలందరూ ప్లాస్టిక్ కి బదులు బట్ట సంచులు, పేపర్ సచులను విరివిగా ఉపయోగించాలని మరియు ఇండ్లల్లో జరిగే శుభకార్యాలు,ఉత్సవాలు మరియు సమావేశాలలో ప్లాస్టిక్ ప్లేట్లు,గ్లాసులు,స్పూన్ లకు బదులు స్టీల్, పునర్వినియోగ పాత్రలు మాత్రమే వినియోగించాలని కోరారు.ఇంటివద్ద ఉత్పత్తి అయ్యే చెత్తను పారిశుధ్య కార్మికులు వచ్చినపుడు వారికి మాత్రమే అందించాలని మరియు హోమ్ కంపోస్టింగ్ ను ప్రతిఒక్కరూ పాటించాలని ఆయన సూచించారు.అనంతరం పెద్దచెరువు పరిసరప్రాంతాల్లో పూడికతీత పనులను పరిశీలించి పారిశుధ్య కార్మికులను తగిన సూచనలు చేశారు.అలాగే జనాభా గణన వాలేంటీర్ల సమావేశం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించి మాట్లాడుతూ.. ప్రతిఒక్క ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి సర్వే నిర్వహించాలని, ప్రజల గణన పారదర్శకంగా నిర్వహించాలని, ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా సర్వేను నాణ్యతతో చేయాలనన్నారు.ఈకార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహప్రియ,అసిస్టెంట్ ఇంజనీర్ శిరీషా,మెప్మా బాబా,పురపాలక సంఘ సిబ్బంది,టీడీపీ నాయకులు గిరిబాబు, రాష్ట్రకురబ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడ్,ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యులు నాగరాజు, పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్ష, కార్యదర్శులు నరసింహులు,నారాయణ,శ్రీపురంసీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం మరియు ప్రజారోగ్యంపై శ్రద్ధ వహిస్తున్నాం



పలమనేరు,పెన్ పవర్,మే 23, పారిశుధ్యం మరియు ప్రజారోగ్యంపై శ్రద్ధ వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి స్పష్టం చేశారు.స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్రలో భాగంగా పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాన్ని పట్టణంలోని కూరగాయల మార్కెట్ మరియు పెద్దచెరువు పరిసర ప్రాంతాలలో నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వము పారిశుధ్యం మరియు ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని మరియు ప్రజల ఆరోగ్య ప్రమాణాల విషయమై మరింత కృషి చేస్తుందన్నారు.ప్రజల మరియు స్వచ్ఛంద సంస్థలు స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యములో పారిశుధ్య నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రజలందరూ ప్లాస్టిక్ కి బదులు బట్ట సంచులు, పేపర్ సచులను విరివిగా ఉపయోగించాలని మరియు ఇండ్లల్లో జరిగే శుభకార్యాలు,ఉత్సవాలు మరియు సమావేశాలలో ప్లాస్టిక్ ప్లేట్లు,గ్లాసులు,స్పూన్ లకు బదులు స్టీల్, పునర్వినియోగ పాత్రలు మాత్రమే వినియోగించాలని కోరారు.ఇంటివద్ద ఉత్పత్తి అయ్యే చెత్తను పారిశుధ్య కార్మికులు వచ్చినపుడు వారికి మాత్రమే అందించాలని మరియు హోమ్ కంపోస్టింగ్ ను ప్రతిఒక్కరూ పాటించాలని ఆయన సూచించారు.అనంతరం పెద్దచెరువు పరిసరప్రాంతాల్లో పూడికతీత పనులను పరిశీలించి పారిశుధ్య కార్మికులను తగిన సూచనలు చేశారు.అలాగే జనాభా గణన వాలేంటీర్ల సమావేశం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించి మాట్లాడుతూ.. ప్రతిఒక్క ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి సర్వే నిర్వహించాలని, ప్రజల గణన పారదర్శకంగా నిర్వహించాలని, ఎటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా సర్వేను నాణ్యతతో చేయాలనన్నారు.ఈకార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహప్రియ,అసిస్టెంట్ ఇంజనీర్ శిరీషా,మెప్మా బాబా,పురపాలక సంఘ సిబ్బంది,టీడీపీ నాయకులు గిరిబాబు, రాష్ట్రకురబ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడ్,ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యులు నాగరాజు, పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్ష, కార్యదర్శులు నరసింహులు,నారాయణ,శ్రీపురంసీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థులను కలెక్టర్లను చేస్తానన్న ఐఆర్ఎస్ అధికారి యాదగిరి



పలమనేరు,పెన్ పవర్, మే 23, గ్రామీణ విద్యార్థులను కలెక్టర్లను చేస్తానని ఐఆర్ఎస్ అధికారి యాదగిరి అన్నారు. గంగవరం మండలం లోని కృష్ణారెడ్డి చైతన్య స్కూల్ నందు జరుగుతున్న పినాక యువజన సాధికారత శిక్షణ కార్యక్రమానికి వ్యవస్థాపకులు ప్రస్తుత విశాఖపట్నం కమీషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ అధికారి యాదగిరి (ఐఆర్ఎస్) విచ్చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతను భవిష్యత్తుకు మార్గదర్శకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పినాక ట్రస్ట్ పలమనేరులో ఉచిత యువజన సాధికారత శిక్షణ గత 13 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామన్నారు.యువత తమలోని నైపుణ్యాలను గుర్తించి, సరైన మార్గంలో పయనించినప్పుడే అనుకున్న విజయాలను సాధించగలరని, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల విజయానికి నిజమైన ప్రయాణం ఇక్కడే మొదలవ్వాలన్నారు. పినాక ట్రస్ట్ సివిల్స్ పై ఆసక్తి ఉన్న విద్యార్థులకు దిశానిర్దేశం చేసేందుకు ఎల్లప్పుడూ ముందుంటుందని వివరించారు.విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, స్పోకెన్,కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు పోటీ పరీక్షలకు ఉపయోగపడే ఆంగ్ల భాషా నైపుణ్యాలు, కాంపిటిటేటివ్ ఎగ్జామ్స్, బిజినెస్,సాఫ్ట్‌వేర్,సిఏ మరియు ఇతర రంగాలలో ఉన్న ఉపాధి అవకాశాలపై వివరించారు.ఇటీవల పలమనేరు నుంచి సివిల్స్ లో రాణించిన జయశ్రీచే ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సివిల్స్ లో రాణించాలంటే ఈ వేదిక చాలా బాగా ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరూ తరగతులు క్షుణ్ణంగా విని సివిల్స్ నందు మంచి ర్యాంకులు సాధించాలన్నారు.అనంతరం ఆమెకు యాదగిరి పినాక సభ్యులు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్లు డి.జయశ్రీ, గజేంద్రగౌడు సభ్యులు ముద్దుకృష్ణ,మల్లికార్జున,చలపతి,రూపేష్, లోకేష్,హరి మరియు శివ,ఎల్ఐసి మునిరాజ, బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ : ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

## ఎంపిడిఓ ప్రాంగణంలో ప్రజా దర్బార్ కు అనూహ్య స్పందన

పెళ్లకూరు,పెన్ పవర్, మే 23 ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ప్రజా దర్బార్ కార్యక్రమంను ఏర్పాటు చేసిందని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా. నెలవల విజయ శ్రీ అన్నారు.మండలంలోని శనివారం నాడు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి ప్రతి సమస్యకు పరిష్కారం దొరికే విధంగా ప్రజా దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. సీయం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారద్యంలోని కూటమి ప్రభుత్వంలో అన్నీ వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. గత వైసీపీ హయాంలో ప్రజల సమస్యలను పట్టించుకోలేదు కాబట్టే ఈ నాడు సమస్యలు వెలువెత్తుతున్నాయన్నారు. మండలంలో శనివారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో 40 అర్జీలు రావడం జరిగిందన్నారు. ఎక్కువగా మండలంలో భూసమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. మండలంలోని ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని ప్రజలను కోరారు. మండలంలో పలు ప్రాంతాల నుండి ప్రజలు తమ సమస్యలపై వినతులు అందచేశారని వాటిని త్వరగతిన పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులను కోరారు. అదేవిదంగా పల్లెపండుగ 1 ఌ 2 ద్వారా నియోజకవర్గవ్యాప్తంగా రికార్డు స్థాయిలో సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టామని,గత పదేళ్లలో కనీసం రోడ్డు గుంతల్లో మట్టి వేసే దిక్కు కూడా లేదుని,కానీ నేడు ప్రజా సంతృప్తే ధ్యేయంగా పనులు పూర్తి చేస్తున్నామన్నారు.నియోజకవర్గంలో ఇళ్లు లేని పేదలను గుర్తించి తక్షణమే సర్వే చేయాలని కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు అందజేస్తామన్నారు. ఈ కఠినమైన వేసవి కాలంలో నియోజకవర్గ పరిధిలోని ఏ ఒక్క గ్రామంలో కూడా తాగునీటి సమస్య తలెత్తడానికి వీల్లేదన్నారు.వర్షాకాలం రాకముందే ఈ వేసవిలోనే కాలువలు, చెరువుల పెండింగ్ పనులు పూర్తి చేయాలి. ఎక్కడా గండ్లు పడకుండా కట్టలను బలోపేతం చేయాలన్నారు.ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు ఇబ్బంది పడకుండా ఎక్కడా అప్రకటిత విద్యుత్ కోతలు ఉండకూడదన్నారు.అధికారులు పూర్తి నిబద్ధతతో పనిచేసి ప్రజలను సంతృప్తి పరచాలన్నారు.అలసత్వం వహిస్తే ఎంతటి వారైనా



సహించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం, టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య యాదవ్,టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి శిరసనంభేటీ చైతన్య కృష్ణా రెడ్డి,నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ కిలారి గోపి యాదవ్,టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి,స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడు,తిరుపతి పార్లమెంట్ రైతు విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి నూతలపాటి ప్రసాద్ నాయుడు,టీడీపీ నాయకులు కందమూడి శివకుమార్,పునబాక పోలయ్య, యాగని బెన్నీ,నేలవల్లి సిద్దులయ్య నాయుడు, మదన్ మోహన్ నాయుడు,దువ్వూరు రాకేష్ రెడ్డి, నర్రావుల లోకేష్ నాయుడు, సన్నారెడ్డి వేణు రెడ్డి,దామాతోటి సత్యంరాజు, ఉచ్చురు ప్రసాద్ రెడ్డి,అక్కరపల్లి మాధవ్ రెడ్డి ,వేలూరు రమేష్ రెడ్డి,మల్లు ప్రసాద్,కన్నలి వాసు, శిరసనంభేటీ సుందర్ రామి రెడ్డి,మారుపూరు మస్తాన్ రెడ్డి,వేలూరు హరినాయుడు,పాలచురు నరేంద్ర యాదవ్,తాళ్ల యుగంధర్ గౌడ్,కాంద్ర రమణయ్య, మునీంద్ర ఆయా శాఖ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఆనం ఆకస్మిక పరిశీలన.ఆత్మకూరులో రూ.30 లక్షలతో వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులకు మంత్రి ఆనం ఆదేశం...





ఆత్మకూరు పెన్ పవర్ మే 23. నెల్లూరుపాలెం సెంటర్ నుంచి పట్టణంలోకి వెళ్లే ఆర్ ఌ బి రహదారి మరమ్మతులకు రూ.30 లక్షల నిధులతో తక్షణమే పనులు చేపట్టాలని రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశించారు. శనివారం ఉదయం ఆత్మకూరులో పలు ప్రాంతాలను అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరిశీలించారు. రోడ్డు మరమ్మత్తు పనులను వెంటనే ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ఆర్ ఌ బి శాఖ అధికారులను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని అధికారులను హెచ్చరించారు.

రోడ్డు మొత్తం ఆధునికీకరణ చేపట్టి చిన్న గుంట కూడా లేకుండా నాణ్యతతో పనులు పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.సెంటర్ లైటింగ్, గ్రీనరీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి పట్టణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.

# బడి వైపు అడుగు.. ప్రగతి వైపు పరుగు..జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..

విజయవాడ, పెన్ పవర్, మే, 23, జిల్లాలో బడి పిలుస్తోంది కార్యక్రమం ఉత్సాహవంతంగా కొనసాగుతోందని.. తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చేలా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది కృషిచేస్తున్నారని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. శనివారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఈవో ఎల్.చంద్రకళ, సమన్వయ శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి వత్సవాయి మండలంలోని భీమవరం, మక్కపేట గ్రామాల్లో పర్యటించారు. విద్యాశాఖ, సమగ్రశిక్ష ఆధ్వర్యంలో జరుగుతున్న బడి పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. భీమవరంలో ఇంటింటి అవగాహన కార్యక్రమంలో పాల్గొని తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలో చేరిన 26 మంది చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మక్కపేటలోని జెడ్పీ ఉన్నతపాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రవేశాల తీరుతెన్నులను పరిశీలించారు. బడి



బయట ఉన్న పిల్లలను సైతం గుర్తించి పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి చిన్నారి పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను అభ్యసించేలా అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, డిజిటల్ విద్య, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు వంటి సౌకర్యాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. చదువుతోనే పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని, ప్రతి బాలబాలిక తప్పనిసరిగా బడిలో చేరేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. డ్రాప్అవుట్ పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించే దిశగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మన బడి మన భవిష్యత్తు కింద జరుగుతున్న పనులను పాఠశాలలు ప్రారంభమయ్యేసరికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు...

# అంతర్జాతీయ వేదికపై నాయుడుపేట యువకునికి అరుదైన గౌరవం

## గూడూరు కిషోర్ కుమార్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం





నాయుడుపేట, పెన్ పవర్, మే 23 పుదుచ్చేరి లోని హోటల్ అన్నమలై ఇంటర్నేషనల్ లో శనివారం నిర్వహించిన ఆసియ ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ యూనివర్సిటీ-అవార్డు ప్రధానోత్సవం 2026 కార్యక్రమంలో నాయుడుపేటకు చెందిన ప్రముఖ సామాజిక సేవకులు గూడూరు కిషోర్ కుమార్ కు సోషల్ సర్వీస్ విభాగంలో గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందుకున్నారు.ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని నాయుడుపేటకు చెందిన గూడూరు కిషోర్ కుమార్ సాధారణ కుటుంబం నుంచి ఎదిగి,తన సేవా ప్రస్థానాన్ని సమాజ సేవతో ప్రారంభించారు.ఆర్యవైశ్య సంఘంలో సభ్యునిగా సేవలందిస్తూ,అనంతరం తిరుపతి జిల్లా రూరల్ వ్యవస్థాపక అధ్యక్షునిగా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు పొందారు.అందరూ బాగుండాలి అందులో నేనుండాలి" అనే మహోన్నత భావనతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రతిఫలం ఆశించకుండా నిలుస్తూ వచ్చిన ఆయన సేవలను గుర్తించిన విశ్వవిద్యాలయం ఈ అరుదైన గౌరవాన్ని అందజేసింది.ఈ గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని ప్రముఖులు,విశిష్ట అతిథుల సమక్షంలో ఘనంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు మాజీ అసిస్టెంట్ న్యాయమూర్తి డా.జె.హరిదాస్,నేషనల్ కరాటే రిఫరర్ డా.శ్రీనాథ్, కాలాగైనారపాతాయి మంత్లీ మ్యాగజైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ శేఖరన్,ప్రముఖ న్యాయవాది, వ్యాపారవేత్త రాజగోపాలన్,చెన్నై హైకోర్టు న్యాయవాది సింగం ఎం.ఎల్ రాజేష్,తమిళనాడు ప్రెస్ మీడియా రిపోర్టర్స్ యూనియన్ స్టేట్ ప్రెసిడెంట్ శివ తైలవన్,మంజునాథ్ స్వామీజీ(కర్ణాటక), టైమ్స్ వరల్డ్ రికార్డు హోల్డర్ డాక్టర్ అరుణ్ చిన్న దొరై లు మాట్లాడుతూ సామాన్యుడిగా ప్రారంభమైన సేవా ప్రయాణం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం నాయుడుపేట ప్రాంత ప్రజలకు గర్వకారణమైంది.నిస్వార్థ సేవకు ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందనే విషయానికి గూడూరు కిషోర్ కుమార్ సజీవ ఉదాహరణ అని పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘాలు,మిత్రులు,స్వచ్ఛంద సేవా సంస్థలు,ప్రజాప్రతినిధులు పలువురు ప్రముఖులు గూడూరు కిషోర్ కుమార్ అభినందనలు తెలియజేశారు.

# బ్రతుకుకు భరోసా రావాలి... జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ..

గుంటూరు, పెన్ పవర్, మే, 23, దివ్యాంగుల బ్రతుకుకు భరోసా రావాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ అన్నారు. ఉద్యోగులు, ఎస్.సి, ఎస్.టి, దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ ను శనివారం ఎస్ఆర్ శంకరన్ సమావేశం మందిరంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని దివ్యాంగుల వద్దకు నేరుగా వెళ్లి వారి అర్జీలను స్వీకరించారు. ఉపాధి అవకాశాలు కల్పించాలని దివ్యాంగులు కోరగా ఒకసారి ఉపాధి పొందిన తరువాత మరల వెనుదిరిగి చూడరాదని అన్నారు.లి మొత్తం ఎంత మంది ఉన్నారు, వారి అర్హతలు, నైపుణ్యాలు, అనుభవాలను తెలియజేస్తూ మొత్తం సమాచారం అందించాలని సూచించారు. నైపుణ్యాలు అవసరమైతే ఉపాధి కల్పన, నైపుణ్య అభివృద్ధి శాఖ ద్వారా శిక్షణ కల్పించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని, ఆ



మేరకు అవకాశాలు కల్పించుటకు సహకరిస్తామని, దానిని వినియోగించుకోవాలని కోరారు. దివ్యాంగులను పేరు పేరునా పలకరించి కలెక్టర్ వారి వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, ఎస్.సి కార్పొరేషన్ ఇ.డి డి.దుర్గా భాయి, జిల్లా రిజిస్ట్రార్ శైలజ, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, తదితరులు పాల్గొన్నారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# అపస్మారక స్థితిలో గుర్తుతెలియని వ్యక్తి.



తిరుపతి క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,మే 23. తిరుపతి రైల్వే స్టేషన్ లో ఓ గుర్తు తెలియని వ్యక్తి ప్రమాద పరిస్థితిలో ఉండడంతో సిబ్బంది గుర్తించి ఆసుపత్రికి తరలించారు. తిరుపతి రైల్వే పోలీసుల వివరాల మేరకు.... శుక్రవారం రాత్రి 6 వ ఫ్లాట్ ఫారం మీద ఓ గుర్తు తెలియని వ్యక్తి పిట్స్ తో గిలగిలా కొట్టుకోవడంతో సిబ్బంది గుర్తించి 108 వాహనంలో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. వైద్య చికిత్స అందిస్తున్న వైద్యులు అతడి పరిస్థితి ప్రమాదంగా ఉందని, గుండె నొప్పి రావడం వలనే ప్రమాదంలో ఉన్నట్టు వైద్యులు తెలుపుతున్నారు. అయితే ఆ వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు పోలీసులకు లభించలేదు. ప్రమాద పరిస్థితిలో ఉన్న వ్యక్తిని సంబంధికులు ఎవరైనా గుర్తించిన ఎడల తిరుపతి రైల్వే ఇన్స్పెక్టర్N. వరప్రసాద్ 9247575618 రైల్వే సబ్ -ఇన్స్పెక్టర్ E. V. నరసింహం 9247575619 లను సంప్రదించాలని కోరుతున్నారు.

# సినీ నటుడు ప్రకాష్ రాజ్ మీద కఠిన చర్యలు తీసుకోవాలి... జిల్లా బిజెపి అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు..

గుంటూరు, పెన్ పవర్, మే, 23, మన భారతదేశ ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి సినీ నటుడు ప్రకాష్ రాజ్ మీద కఠిన చర్యలు తీసుకోవాలని 140 కోట్ల మంది భారతదేశ ప్రజలకు ప్రతినిధిగా ఉన్నటువంటి భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని ఉద్దేశించి చులకన భావంతో మాట్లాడినటువంటి వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని ప్రకాష్ రాజ్ పై తక్షణమే ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు కట్టాలని భారతీయ జనతా పార్టీ గుంటూరు జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది ఎన్నికల్లో పోటీ చేస్తే కనీస డిపాజిట్లు కూడా తెచ్చుకోలేనటువంటి వ్యక్తులు ఈ విధంగా మాట్లాడటం ఎంతవరకు కరెక్ట్ అని ఇటువంటి వ్యక్తులను కఠినంగా శిక్షిస్తే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు కాకుండా ఉంటాయని తెలియజేస్తున్నాం ఈరోజు దేశ ప్రధానమంత్రి ని విమర్శించే స్థాయికి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నందుకు ఇటువంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని మరొకసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయని గుంటూరు జిల్లా కమిటీ హెచ్చరిస్తుంది చెరుకూరి తిరుపతిరావు గుంటూరు జిల్లా బిజెపి అధ్యక్షులు

# విపిఆర్ నేత్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఆనం

## ఏఎస్ పేట మండలం చిరమన గ్రామంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, వేమిరెడ్డి దంపతుల

## ఆత్మకూరు నియోజకవర్గంలో నేటి నుంచి ప్రారంభమైన విపిఆర్ నేత్ర... కార్యక్రమం







ఆత్మకూరు పెన్ పవర్ మే 23. విపిఆర్ నేత్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఆనం, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చిరమన గ్రామంలో 50 లక్షలతో చెరువు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, 32 లక్షలతో ఏడు సిమెంట్ రోడ్లకు ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు నాణ్యమైన కంటి చూపును అందించాలనే మంచి ఆలోచనతో వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా వేమిరెడ్డి దంపతులు చేపట్టిన మహత్తర కార్యక్రమం విపిఆర్ నేత్ర : మంత్రి ఆనం విపిఆర్ ఫౌండేషన్ ద్వారా విపిఆర్ దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం... వారి దాతృత్వం వెలకట్టలేనిది మన ఇంటి ముందుకే వైద్యాన్ని తీసుకొచ్చి ప్రతి ఒక్కరికి కూడా దృష్టిలోపాలు లేకుండా నాణ్యమైన కంటి చూపును అందించాలని వారు చేస్తున్న ఈ గొప్ప ప్రయత్నం వారి మంచి మనసులకు నిదర్శనం ఈరోజు నుంచి ఆత్మకూరు నియోజకవర్గంలోని 136 గ్రామపంచాయతీల్లో పెద్ద ఎత్తున వి పిఆర్ నేత్ర కార్యక్రమం ద్వారా కంటి వైద్య పరీక్షలు అనుభవజ్ఞులైన వైద్యుల సమక్షంలో నిర్వహిస్తారు.... ఉచితంగా కంటి అద్దాలు కూడా అందజేస్తారు ఈ కార్యక్రమాన్ని ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని... మంచి చూపును పొందాలి : మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

# ఎండలు మండిపోతున్నాయి - జాగ్రత్తలు పాటించాలి

## నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట, పెన్ పవర్ మే 23: రాష్ట్రంలో తీవ్రంగా పెరిగిన ఉష్ణోగ్రతలు, వడగాల్పులు ప్రజారోగ్యానికి తీవ్రమైన ముప్పుగా మారాయని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూచనలను అమలు చేయాలని స్థానికులకు విజ్ఞప్తి చేశారు. శనివారం అయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వృద్ధులు, గర్భిణులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇళ్ల నుంచి బయటకు రాకుండా ఉండాలని సూచించారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటే స్థానికంగా సెలవులు ప్రకటించాలని కూడా స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు కలెక్టర్, మండల స్థాయి అధికారులు సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. పల్నాడు జిల్లాలో ఈ మధ్య కాలంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. పిడుగురాళ్లలో 48.1 డిగ్రీల సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదు కాగా నరసరావుపేట ప్రాంతంలోనూ 44 నుంచి 47 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సహాయక చర్యల కోసం అధికారులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్-2026 ప్రకారం జిల్లా కలెక్టర్ నేతృత్వంలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయి. ప్రజలకు అవగాహన కల్పించడానికి మండల, గ్రామ స్థాయిలో క్యాంపెయిన్లు నడుపుతున్నాం. పని చేసే స్థలాల్లో తాగునీరు, మజ్జిగ, (ఓఆర్ఎస్) ప్యాకెట్లు, నీడ కల్పించాలని ఆదేశించాం. అత్యవసర చికిత్స కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు, IV ఫ్లూయిడ్స్ సిద్ధంగా ఉంచాం. 108 అంబులెన్స్ సేవలు సన్నద్ధంగా ఉన్నాయి. నిర్మాణ కార్మికులు, రోడ్డు పనులు చేసుకునే కూలీలు మధ్యాహ్నం సమయంలో పని చేయకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలు ఎండలో ఎక్కువసేపు బయట ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. నీరు ఎక్కువగా తాగాలి, ఒ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, పండ్లు తినాలి. ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వడగాల్పులు మరింత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు ముఖ్యమంత్రి సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మహానాడుకు కార్యోన్ముఖులు కండి

## ఇది మనందరి పండుగ... మన మనసు నిండుగా జరిగే వేడుక.... ఉరకలెత్తే ఉత్సాహంతో సన్నద్ధం కండి





ఆత్మకూరు పెన్ పవర్ మే 23. మహానాడు పసుపు పండుగను వైభవంగా నిర్వహించేందుకు ఆత్మకూరు నియోజకవర్గంలో 11 క్లస్టర్లు ఏర్పాటు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మహానాడు విజయవంతం పై ఆత్మకూరు నియోజకవర్గ ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలతో కీలక సన్నాహక సమావేశం నిర్వహించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధునిక టెక్నాలజీతో రాష్ట్రవ్యాప్తంగా 1850 పైచిలుకు కేంద్రాల్లో మహానాడు నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నాం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ ప్రసంగాలను ప్రతి క్లస్టర్‌లో ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించాం.మహానాడు నిర్వహణకు ఆత్మకూరు నియోజకవర్గంలోని ఒక మున్సిపాలిటీ ఆరు మండలాల్లో ప్రత్యేకంగా 11 క్లస్టర్లు ఏర్పాటు చేశాం. ప్రతి మండలం, పట్టణం పరిధిలో పార్టీ శ్రేణులు, నాయకులు సమన్వయంతో పనిచేసేలా క్లస్టర్ వ్యవస్థను రూపొందించాం.మర్రిపాడు మండలంలో రెండు క్లస్టర్లు ఏర్పాటు చేసి, కృష్ణాపురం పాక్స్ సమీపం లో మొదటి క్లస్టర్ మరియు మర్రిపాడు మండల కేంద్ర బాబా గార్డెన్స్ వద్ద రెండవ క్లస్టర్ మహానాడు వేదికలను సిద్ధం చేశాం.అనంతసాగరం మండలంలో చిలకలమర్రి మల్లెంకొండయ్య స్వామి ఆలయం సమీపం మొదటి క్లస్టర్, అనంతసాగరం నేషనల్ ఫంక్షన్ హాల్ వద్ద రెండవ క్లస్టర్ కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశాం.ఆత్మకూరు రూరల్ పరిధిలో శ్రీధర్ గార్డెన్స్ కన్వెన్షన్ హాల్ వద్ద, ఆత్మకూరు పట్టణంలో రవి తేజ కళ్యాణమండపంలో మహానాడు నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం. ఏఎస్ పేటలో కామాక్షి కళ్యాణమండపం లో మొదటి క్లస్టర్ మరియు చిరమన గ్రామంలో రెండవక్లస్టర్ కేంద్రాల ద్వారా పార్

# కార్మికుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు






నరసరావుపేట, పెన్ పవర్ మే 23: రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శనివారం నరసరావుపేట పట్టణంలోని మల్లమ్మ సెంటర్ వద్ద రోజువారీ కూలీ కోసం వేచి ఉన్న భవన నిర్మాణ కార్మికులతో ఆయన సంక్షేమ పథకాల గురించి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కార్మికులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ గుర్తింపు కార్డు కోసం తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెమటోడ్చి రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్న కార్మిక సోదరుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది. కార్మికుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను మరింత బలోపేతం చేసిందని తెలిపారు. ఏపీ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి పథకాల అవగాహన కల్పించారు. 2026 జీవో నెంబర్ 6 ప్రకారం ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఆధ్వర్యంలో రిజిస్టర్ అయిన కార్మికులకు 01-03-2026 నుండి ఈ కింది సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయని ఎమ్మెల్యే వివరించారు.

ముఖ్యమైన పథకాలు

వివాహ కానుక: రూ. 20,000

మహిళా కార్మికురాలికి, కార్మికుడి/కార్మికురాలి ఇద్దరి కుమార్తెల వివాహానికి ఆర్థిక సహాయం అందిస్తారు. కార్మికుడు రిజిస్టర్ అయిన సంవత్సరం తరువాత ఈ పథకం వర్తిస్తుంది. ఆధార్ కార్డు, వివాహ ధృవీకరణ పత్రం, బ్యాంక్ పాస్ పుస్తకం, గుర్తింపు కార్డు జిరాక్స్‌లు సమర్పించాలన్నారు. ప్రసూతి సహాయం: రూ. 20,000, కార్మికుని భార్య మరియు మహిళా కార్మికులకు ప్రసూతి సమయంలో ఆర్థిక సహాయం. రిజిస్ట్రేషన్ అయిన ఏడాది తరువాత వర్తిస్తుంది. ఆధార్, కాన్పు సర్టిఫికెట్, జనన ధృవీకరణ పత్రం, బ్యాంక్ పాస్‌బుక్, గుర్తింపు కార్డు అవసరమన్నారు. సహజ మరణ ఉపశమన పథకం: రూ. 60,000, సహజ మరణం చెందిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం. మరణించిన వ్యక్తి, నామినీ ఆధార్ కార్డులు, గుర్తింపు కార్డు, ఈ-సేవా పోర్టల్ ద్వారా జారీ చేసిన మరణ ధృవీకరణ పత్రం, నామినీ బ్యాంక్ పాస్‌బుక్, ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్ జతచేయాలన్నారు. అర్హులైన ప్రతి కార్మికుడు బోర్డులో నమోదు చేసుకుని ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దళారులను నమ్మవద్దు. పూర్తి వివరాలకు కార్మిక శాఖ కార్యాలయాన్ని లేదా ఈ-సేవా కేంద్రాలను సంప్రదించండి అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, బీజేపీ నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, కార్మిక సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. కార్మికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.


# 54 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు

# పంపిణీ చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

## రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, మానవతా దృక్పథంతో పాలన సాగిస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్ ) ద్వారా అండగా నిలుస్తున్నారు.







నెల్లూరు పెన్ పవర్ మే 23. కోవూరు నియోజకవర్గ పరిధిలో 54 మంది లబ్ధిదారులకు రూ.37,21,705 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేయడం జరిగింది. అలాగే నెల్లూరు పార్లమెంట్ పరిధిలో కూడా మరో 8 మంది లబ్ధిదారులకు రూ.3,90,457 విలువైన సహాయాన్ని అందించడం జరిగింది.ఇప్పటివరకు కోవూరు నియోజకవర్గంలో మొత్తం 804 మందికి రూ.8,47,81,474 విలువైన ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందించడం జరిగింది. అవసర సమయంలో పేద ప్రజలకు భరోసాగా నిలుస్తూ, వారికి అండగా ఉంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోవూరు నియోజకవర్గ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

# గిరిజన హక్కుల కోసం ఐక్యతే శక్తి

## గిరిజన హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు: వై.ఎల్. రామాంజనేయులు






నరసరావుపేట, పెన్ పవర్ మే 23: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కులను నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.ఎల్. రామాంజనేయులు విమర్శించారు. శనివారం నరసరావుపేటలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన గిరిజన నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోదీ స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని పేద ప్రజలకు పంచుతానని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు అమలు కాలేదని దుయ్యబట్టారు. ప్రజలతో జీరో బ్యాంక్ ఖాతాలు తెరిపించినప్పటికీ, వారి ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా జమ కాలేదని విమర్శించారు. ఎన్నికల హామీల్లో భాగంగా పేదలకు నివేశన స్థలాలు ఇస్తామని చెప్పి, ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. ఎస్టీలకు కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని, బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సమాఖ్య బలోపేతం కోసం ఏడు నియోజకవర్గాల్లో కమిటీలు ఏర్పాటు చేసి, జిల్లా మహాసభ నిర్వహించాలని సూచించారు. గిరిజన సమస్యలను నిరంతరం అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. అల్లూరి సీతారామరాజు, ఏకలవ్యుడు, సేవాలాల్ మహారాజ్, చెంచులక్ష్మి వంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని గిరిజన సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గిరిజన సమాఖ్యకు అండగా సిపిఐ నాయకులు పల్నాడు జిల్లాలో గిరిజనులు అధికంగా ఉన్నారని, గిరిజన సమాఖ్యను బలోపేతం చేసే దిశగా పూర్తి సహకారం అందిస్తామని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. మారుతి వరప్రసాద్, సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ తెలిపారు. పేదల పక్షాన సిపిఐ నిరంతరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. జిల్లా కమిటీ ఏర్పాటు కార్యక్రమం అనంతరం గిరిజన సమాఖ్య పల్నాడు జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. కన్వీనర్‌గా బి. శ్రీను నాయక్‌ను ఎన్నుకోగా, సభ్యులుగా కోయా శీను, వాకుడావతు శివుడు నాయక్, పాలపర్తి శ్రీనివాసరావు, రమావతు సురేష్ నాయక్, కేతావతు రంగనాయకులు, వాకుడావతు నాగేశ్వరరావు, సి.హెచ్ నాగరాజు, లక్ష్మా నాయక్, భూక్య నరసింహ నాయక్ తదితరులు ఎంపికయ్యారు. ఈ సమావేశంలో గిరిజన రాష్ట్ర నాయకులు జి. రవీంద్ర, సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్యతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజన నాయకులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో "మహానాడు" సన్నాహక సమీక్ష

**ఈసారి మహానాడు భౌతిక మరియు డిజిటల్ పద్ధతిలో నిర్వహణ**

**నరసరావుపేట నియోజకవర్గంలో టిడిపి 20 ఏళ్ల తర్వాత గెలుపుకు కారణం కార్యకర్తల కష్టమే**

**నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు**





నరసరావుపేట, పెన్ పవర్ మే 23: ఈనెల 27, 28 తేదీల్లో జరగనున్న టీడీపీ మహానాడును విజయవంతం చేసేందుకు నరసరావుపేట మండలంలోని 7 గ్రామాల క్లస్టర్ ఇంచార్జ్ అబ్బూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఇస్సప్పాలెం మహంకాళి అమ్మవారి దేవస్థానం మీటింగ్ హాల్‌లో సన్నాహక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. సమావేశంలో ఎమ్మెల్యే అరవిందబాబు మాట్లాడుతూ సీనియర్ నాయకులు 44 ఏళ్లుగా పార్టీకి నిస్వార్థంగా కష్టపడుతున్నారు. అభ్యర్థి ఎవరైనా గెలిపించే బాధ్యత తీసుకున్నారని కొనియాడారు. నరసరావుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ 20 ఏళ్ల తర్వాత తిరిగి గెలవడానికి ప్రధాన కారణం కార్యకర్తల ధైర్యం, కష్టపడిన తీరేనని స్పష్టం చేశారు. 2024 ఎన్నికల్లో కులాలు, మతాలు, రాజకీయాలు చూడకుండా అందరూ ఓటు వేశారని, టీడీపీ, జనసేన, బీజేపీయే కాకుండా వైసీపీలో ఉన్న నాయకులు, కార్యకర్తలు సైతం 10 వేల ఓట్లు వేశారని తెలిపారు. ఎన్నికలకు ఆరు నెలల ముందే వైసీపీ వాళ్లు మనతో కలిసి పని చేశారు. వాళ్లను గౌరవిస్తూ ముందుకు వెళ్తున్నామని అన్నారు.

**మహానాడు ఏర్పాట్లపై దిశానిర్దేశం**

ఏపీలో ఈ ఏడాది తెలుగుదేశం పార్టీ మహానాడు ను హైబ్రిడ్ పద్ధతిలో (భౌతిక మరియు డిజిటల్) మే 27, 28 తేదీలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నారని తెలిపారు. పొదుపు చర్యల్లో భాగంగా ఆన్‌లైన్ ద్వారా కూడా క్యాడర్ అంతా భాగస్వామ్యం అయ్యేలా పార్టీ అధినేత సీఎం చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మహానాడుకు రావిపాడు, ఇస్సాపాలెం, ములకలూరు, అగ్రహారం, పమిడిపాడు, రెడ్డిపాలెం, దొండపాడు, జొన్నలగడ్డ గ్రామాల నుంచి కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. వర్చువల్‌గా జరిగే మహానాడుకు అవసరమైన ఏర్పాట్లు, గ్రామాల వారీగా సమన్వయంపై నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇంచార్జ్ అబ్బూరి శ్రీనివాసరావు, మండల పార్టీ నాయకులు, మహిళా నాయకులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రజల దినచర్యగా మారాలి : ప్రత్తిపాటి

## క్లీన్ స్వీప్ లో భాగంగా చీపురు పట్టి రోడ్డు శుభ్రం చేసిన ప్రత్తిపాటి.






చిలకలూరిపేట , పెన్ పవర్, మే 23 : చిలకలూరిపేట : ప్రజల భాగస్వామ్యం, వారి బాధ్యతాయుత పనితీరుతోనే ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం అవుతాయని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. శనివారం ఆయన చిలకలూరిపేటలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో పాల్గొన్నారు. స్వయంగా చీపురు పట్టిన ప్రత్తిపాటి.. స్థానిక నాయకులతో కలిసి రోడ్డు శుభ్రం చేశారు. అనంతరం ఒక కూడలిలో తాటిముంజలు అమ్ముతున్న చిన్నారులతో మాట్లాడి, ఎక్కడి నుంచి వచ్చారు. తాటికాయలు ఎక్కడ తెచ్చారు.. అన్నీ అమ్మితే ఎంత లాభం వస్తుందని వారిని ప్రశ్నించగా, పిల్లలు ఉత్సాహంగా ప్రత్తిపాటికి సమాధానమిచ్చారు. అనంతరం వారి వద్ద ముంజలు కొనుగోలు చేసి రుచిచూసిన ప్రత్తిపాటి బాగున్నాయని వారిని మెచ్చుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్ని ప్రజలు తమ సొంతపనులుగా భావించాలి అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ క్లీన్ స్వీప్ అయినా.. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర అయినా ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతాయన్నారు. ప్రభుత్వం వీధులు, పట్టణాలు, గ్రామాల శుభ్రతను ఒక ప్రాజెక్టులా నిర్వహిస్తోందని, అలాంటప్పుడు ప్రజలు ఇష్టానసారం వ్యవహరిస్తే ఉపయోగం ఏముంటుందని ప్రత్తిపాటి ప్రశ్నించారు. ప్రజల సొమ్ముతో ప్రభుత్వం ఒక మంచి ఆశయంతో చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలంటే, దానిని ప్రజలు తమ సొంత పనిగా భావించాలన్నారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ ప్రజల దినచర్యలో భాగం కావాలన్న ప్రత్తిపాటి.. పరిశుభ్రమైన గ్రామాలు, పట్టణాలే సుస్థిర అభివృద్ధికి అసలైన ప్రామాణికాలుగా నిలుస్తాయన్నారు. హరితాంధ్ర, స్వచ్ఛాంధ్ర అనేవి కేవలం నినాదాలు కావని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే గొప్ప కార్యక్రమాలని ప్రత్తిపాటి తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్, హరితాంధ్ర కార్యక్రమాలతో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మస్తాన్ వలి, బేరింగ్ మౌలాలి, తుపాకుల అప్పారావు , మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం బిషప్ నందమూరి క్రిష్టర్

చిలకలూరిపేట , పెన్ పవర్, మే 23 : చిలకలూరిపేట: మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 29వ తేదీ శుక్రవారం చిలకలూరిపేటలోని ప్రత్తిపాటి గార్డెన్స్ నందు 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు బిషప్ నందమూరి క్రిష్టర్ (ఆల్ ఇండియా బిషప్స్ అండ్ పాస్టర్స్ ఫెలోషిప్ జాతీయ సంయుక్త కార్యదర్శి, ఏపీ స్టేట్ పాస్టర్స్ ఫెలోషిప్ రాష్ట్ర అదనపు కార్యదర్శి, మరియు పల్నాడు జిల్లా అధ్యక్షులు) తెలిపారు. ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో ప్రముఖ శంకర్ కంటి వైద్యశాల సహకారంతో, కంచర్ల శ్రీనివాసరావు నిర్వహణలో ఈ శిబిరం జరగనున్నట్లు వెల్లడించారు. గత 30 సంవత్సరాలుగా ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక వైద్య శిబిరాల ద్వారా లక్ష మందికి పైగా ఉచిత కంటి వైద్యం అందించడంతో పాటు 50 వేల మందికి ఉచిత ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా కిడ్నీ, మోకాళ్ల సమస్యలు సహా అనేక రకాల వైద్య సేవలు, శస్త్రచికిత్సలను ప్రత్తిపాటి పుల్లారావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 29వ తేదీ శుక్రవారం నిర్వహించే శిబిరాన్ని ప్రజలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. శిబిరానికి హాజరయ్యే వారికి భోజన వసతితో పాటు రవాణా ఖర్చులు, కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. కంటి శుక్లాలు (క్యాటరాక్ట్) సమస్యలకు మాత్రమే పరిమితం కాకుండా, ఈసారి మరింత విస్తృత స్థాయిలో సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. రెటీనా సంబంధిత వ్యాధులు, రెటీనా డిటాచ్మెంట్‌తో పాటు కంటికి సంబంధించిన పలు క్లిష్ట సమస్యలకు నిపుణులైన వైద్యులచే ఉచిత పరీక్షలు, చికిత్సలు అందించనున్నట్లు చెప్పారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రత్తిపాటి పుల్లారావు వంటి నాయకులు దేవుడు ప్రజలకు ఇచ్చిన వరమని బిషప్ నందమూరి క్రిష్టర్ అభిప్రాయపడ్డారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, ప్రత్తిపాటి పుల్లారావుకు, వారి కుమారుడు ప్రత్తిపాటి శరత్‌కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావుకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న సాల్వేషన్ ఆర్మీ బృందం




వేమూరు( భట్టిప్రోలు పెన్ పవర్ )మే, 23 : వేడి తీవ్రత అధిక ఉష్ణోగ్రత కారణంగా వేమూరు రక్షణ సైన్యం ఆధ్వర్యంలో శనివారం స్థానిక సాల్వేషన్ ఆర్మీ చర్చి వద్ద లెఫ్టినెంట్ కర్నల్ గేరా థామస్ ఆధ్వర్యంలో ప్రజలకు మజ్జిగ ప్యాకెట్లు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా లెఫ్టినెంట్ కర్నూల్ గేర థామస్ మాట్లాడుతూ ప్రజలకు వేసవి వీడిని అధిగమించేందుకు అన్ని సాల్వేషన్ ఆర్మీ చెక్ చేయల వద్ద ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు, కార్యక్రమంలో రక్షణ సైన్యం యూత్ మరియుమేజర్ రత్నాకర్ హెల్పర్ దోప్పలపూడి జ్యోతి బాబు తల తోటి ప్రదీప్ తిరుపతి మహేష్ గుమ్మడి బుజ్జి రాజు తదితరులు పాల్గొన్నారు

# కొండవీడు ఘాట్ రోడ్, జాతీయ రహదారితో అనుసంధానంతో కోటకు పూర్వ వైభవం : ప్రత్తిపాటి

**ఘాట్ రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలు కేంద్ర మంత్రి గడ్కరీకి అందచేశాం.**

**కేంద్రం నుంచి అనుమతులు, నిధులు వచ్చిన వెంటనే రోడ్డు పనులు ప్రారంభం.**

**శారీరక వ్యాయామంతో ప్రశాంతమైన, మెరుగైన ఆరోగ్యం.**

**సొలసలో రూ.4 లక్షలతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ప్రారంభించిన ప్రత్తిపాటి.**




చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, మే 23 : కొండవీడు: శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతతతో మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని, మందుల వాడకం.. వైద్యసేవలతో పనిలేకుండానే ఎల్లప్పుడూ ఉల్లాసంగా, ఉత్సాహంగా జీవించవచ్చని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శనివారం యడ్లపాడు మండలం సొలస గ్రామంలోని చెరువు కట్టపై రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట వారి ఆధ్వర్యంలో రూ.4 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ను స్థానిక నాయకులతో కలిసి ప్రత్తిపాటి లాంఛనంగా ప్రారంభించారు. రోటరీ క్లబ్ సభ్యులు, స్థానికులతో కలిసి కాసేపు జిమ్ లో వ్యాయామం చేసిన అనంరతం ఆయన మాట్లాడారు.

కొండవీడు ఘాట్ రోడ్డును జాతీయ రహదారికి అనుసంధానిస్తూ త్వరలోనే నూతన రోడ్డు మార్గం ఏర్పడనుందని ప్రత్తిపాటి చెప్పారు. కొత్త రహదారి నిర్మాణ వివరాలు, అంచనా వ్యయం సమాచారాన్ని ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, తాను కేంద్ర మంత్రి గడ్కరీకి అందచేశామన్నారు. కేంద్రం నుంచి నిధులు, పరిపాలనా అనుమతి లభిస్తే, ముఖ్యమంత్రి ఎప్పటినుంచో నిర్మించాలనకుంటున్న చౌడవరం టన్నెల్ నిర్మాణం కూడా పూర్తవుతుందన్నారు. జాతీయ రహదారి నుంచి నేరుగా రోడ్డు అందుబాటులోకి వస్తే, కొండవీడు కోటకు పూర్వ వైభవం లభిస్తుందన్నారు. గతంలో యడ్లపాడు మండలంలో ఎక్కడా చూసినా రోడ్లు అధ్వాన్నంగా ఉండేవని, కూటమిప్రభుత్వం వచ్చాకే అన్నిరోడ్లను అద్దాల్లా తీర్చిదిద్దామన్నారు.

రోటరీ క్లబ్ నిర్వాహకులతో పాటు.. గ్రామ నాయకులు వీరారెడ్డి తదితరుల కృషి వల్లే సొలస గ్రామస్తులకు మంచి వ్యాయామశాల అందుబాటులోకి వచ్చిందన్నారు. సీఎస్సార్ నిధులతో ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్ ను కులమతాలు, పార్టీలకు అతీతంగా అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 27, 28 తేదీల్లో వర్చువల్ గా నిర్వహించే మహానాడుని అన్ని గ్రామాల ప్రజలు విజయవంతం చేయాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, రోటరీ క్లబ్ గవర్నర్ డా. ఎస్.వి. రామ్ ప్రసాద్, రోటరీ సభ్యులు వాసిరెడ్డి బాలకోటి రెడ్డి, ఉప్పుటూరి ప్రసాద్, బోడె రామ సుబ్బారావు, చిలుకూరి శ్రీనివాసరావు, కళ్యాణ్, అడుసుమల్లి మోహన్ రావు, సాంబశివరావు, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరం -- మైలవరపు శివానంద కుమార్




చిలకలూరిపేట , పెన్ పవర్, మే 23 : చిలకలూరిపేట: మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జన్మదినాన్ని పురస్కరించుకొని, ఆయన కుమారుడు ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ శుక్రవారం శంకర్ కంటి వైద్యశాల సహకారంతో 43వ ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీ చిలకలూరిపేట విద్యా సంఘం కార్యదర్శి మరియు కరస్పాండెంట్ మైలవరపు శివానంద కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్తిపాటి పుల్లారావు గత 30 సంవత్సరాలుగా ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి సదవకాశాన్ని పట్టణ ప్రజలంతా వినియోగించుకోవాలని కోరారు. కంటి పొరలు, కంటి శుక్లాలు, రెటీనా సంబంధిత వ్యాధులు, రెటీనా డిటాచ్మెంట్‌తో పాటు ఖరీదైన కంటి చికిత్సలు అవసరమైన వారికి ప్రత్తిపాటి శరత్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా ప్రజాసేవలో కొనసాగుతున్న ప్రత్తిపాటి కుటుంబ సేవలను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావుకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని శ్రీ చిలకలూరిపేట విద్యా సంఘం కార్యదర్శి మరియు కరస్పాండెంట్ మైలవరపు శివానంద కుమార్ ఆకాంక్షించారు.

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు వాయిదా

## పల్నాడు జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి ఎం. నీలావతి దేవి



నరసరావుపేట, పెన్ పవర్ మే 23: ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి పి. రంజిత్ బాషా తెలిపిన వివరాలను, పల్నాడు జిల్లా, నరసరావుపేటలో శనివారం విలేకరుల సమావేశంలో ఎం. నీలావతి దేవి మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ పరీక్షలు మార్పులు గురించి వివరించారు. బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 28-05-2026 (గురువారం) నాడు ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించి నందున, ఆ రోజున నిర్వహించాల్సిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు వాయిదా వేయబడ్డాయన్నారు. 28-05-2026న నిర్వహించాల్సిన ఆర్థిక శాస్త్రం మొదటి పత్రం మరియు గణితం రెండవ పత్రం (భాగం-బి) పరీక్షలను 05-06-2026 (శుక్రవారం) నాడు నిర్వహించనున్నారు అని తెలిపారు. అదేవిధంగా, ముందుగా 05-06-2026న నిర్వహించాల్సి ఉన్న నైతిక విలువలు మరియు మానవ విలువల పరీక్షను 12-06-2026 (శుక్రవారం) నాటికి వాయిదా వేయడం జరిగింది. విద్యార్థులు ఈ మార్పులను గమనించి, కొత్త తేదీల ప్రకారం పరీక్షలకు హాజరు కావాలని అధికారులు సూచించారు.

# రాజ్యసభలో తగ్గనున్న బలం

**విజయవాడ, మే 23 పెన్ పవర్:**
ఏపీలో రాజ్యసభ ఎన్నికల సందడి మొదలైంది. దేశవ్యాప్తంగా పది రాష్ట్రాల నుంచి ఖాళీ అవుతున్న 24 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ వెలువడింది. జూన్ 18న పోలింగ్ జరగనుంది. అయితే ఏపీ నుంచి ఖాళీ అవుతున్న నాలుగు రాజ్యసభ స్థానాలు కూటమికి ఏకగ్రీవం అయ్యే అవకాశం ఉంది. కూటమికి ఏకపక్ష బలం ఉండడంతో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇక్కడ ఛాన్స్ లేదు. ఈ నాలుగు పదవులను కూటమి పార్టీలు పంచుకోనున్నాయి. అయితే ఇప్పటివరకు రాజ్యసభలో ఏపీ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆధిక్యం ఉండేది. కానీ ఇప్పుడు ఆ పార్టీకి ముగ్గురు సభ్యుల బలం తగ్గనుంది. దీంతో నాలుగు స్థానాలు మాత్రమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మిగలనన్నాయి. అదే టైంలో కూటమికి రాజ్యసభలో బలం ఏడింటికి చేరనుంది.ఏపీ నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం 11 మంది ఎంపీలు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 11 మంది సభ్యులతో బలీయమైన శక్తిగా ఉండేది.. 2024 సార్వత్రిక ఎన్నికల సమయానికి ఆ పార్టీ బలం 11 మంది రాజ్యసభ సభ్యులు. సంపూర్ణ బలంతో ఉన్న ఆ పార్టీకి అప్పట్లో ఉపశమనమే. రాష్ట్రంలో శాసనమండలి, కేంద్రంలో రాజ్యసభ ద్వారా రాజకీయం చేయదలచుకుంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అయితే ఏపీలో కూటమి వచ్చిన తర్వాత చాలామంది రాజ్యసభ సభ్యులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఓ నలుగురు రాజ్యసభ సభ్యులు రాజీనామాకు.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం ఏడుకు తగ్గిపోయింది. చివరకు పార్టీలో నెంబర్ 2 గా ఉన్న విజయసాయిరెడ్డి సైతం రాజీనామా చేశారు. మిగిలిన ఏడింటిలో ముగ్గురు సభ్యులు ఇప్పుడు పదవి విరమణ చేస్తున్నారు. దీంతో వైసిపి బలం నాలుగుకు పడిపోనుంది. అదే సమయంలో కూటమి బలం ఏడుకు చేరుకోనుంది.తెలుగుదేశం పార్టీ 2019 ఎన్నికల్లో ఓడిపోయింది. 23 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. దీంతో వైసిపి శాసనమండలితో పాటు రాజ్యసభలో మెజారిటీ పెంచుకుంటూ వచ్చింది. అదే రాజ్యసభ బలంతో బిజెపికి ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. అయితే ఇప్పుడు బిజెపికి రాజ్యసభలో సంపూర్ణ మెజారిటీ దక్కనుండగా.. ఏపీ నుంచి భర్తీ అయ్యే రాజ్యసభ సీట్లు కూటమి ఖాతాలో పడనున్నాయి. వైసిపి బలం తగ్గిపోయి కూటమి బలం పెరగనుంది. దీంతో జాతీయ స్థాయిలో సైతం వైసీపీ బలం తగ్గిపోతోంది. ఇది ఆ పార్టీకి కాస్త మైనస్.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## గోల్డ్ మైన్ తవ్వకాలకు అంతా సిద్ధం

**కర్నూలు మే 23, పెన్ పవర్:** కర్నూలు జిల్లా జొన్నగిరి గోల్డ్ మైన్ ప్రారంభానికి సిద్ధమైంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వచ్చే నెల 27న జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రారంభిస్తారని సమాచారం. ఈ నేపథ్యంలో మంత్రి కొల్లు రవీంద్ర తాజాగా జొన్నగిరిలో పర్యటించారు. టీడీపీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన జొన్నగిరితో పాటుగా అనంతపురం జిల్లా రామగిరిలోనూ గోల్డ్ మైన్స్ ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో అక్కడ కూడా బంగారు ఉత్పత్తిని ప్రారంభించేందుకు అవకాశాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి.కర్నూలు జిల్లా జొన్నగిరి మండలంలో దేశంలోనే తొలి ప్రైవేట్ గోల్డ్ మైన్ ప్రారంభానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. జూన్ నెలలో జొన్నగిరి గోల్డ్ మైన్స్ కార్యకలాపాలు ప్రారంభమవుతాయని సీఎం చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రకటించారు. అయితే కర్నూలు జిల్లాలోనే కాకుండా రాయలసీమలోని మరో జిల్లాలో ఉన్న గోల్డ్ మైన్స్ పైనా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి పెట్టింది. అనంతపురం జిల్లా రామగిరిలో ఉన్న గోల్డ్ మైన్స్‌పైనా ఏపీ సర్కారు ఫోకస్ పెట్టింది. ఈ విషయాన్ని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.గత వైసీపీ ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వంలో మైనింగ్ శాఖలో రూ. 4 వేల కోట్లు అధిక రాబడి వచ్చిందన్నారు కొల్లు రవీంద్ర. జియో మైసూర్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ సంస్థ జొన్నగిరిలో బంగారు శుద్ధి, ఉత్పత్తికి సిద్ధమైందని.. ఇందుకోసం అత్యాధునిక టెక్నాలజీతో పనిచేసే యంత్రాలను ఉపయోగించనున్నట్లు తెలిపారు. జొన్నగిరిలో టన్ను మట్టి నుంచి ఒక గ్రాము బంగారం తీయవచ్చన్నారు. ప్రస్తుతం 300 మీటర్ల వరకూ తవ్వకాలు జరిగాయని.. భవిష్యత్తులో 2. కి.మీ లోతు వరకూ తవ్వకాలు జరపనున్నట్లు తెలిపారు. అనంతపురం జిల్లాలోని రామగిరిలో కూడా గోల్డ్ మైన్స్‌ను గుర్తించామని కొల్లు రవీంద్ర వివరించారుమరోవైపు రామగిరి గోల్డ్ మైన్స్ సుమారు 20 ఏళ్ల కిందట మూసేశారు. వైసీపీ ప్రభుత్వంలో గనుల్లో తవ్వకాల కోసం సంస్థలను ఎంపిక చేసే ప్రయత్నాలు జరిగాయి. అయితే ఆ తర్వాత అడుగులు ముందుకు పడలేదు. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి రామగిరితో పాటుగా, రొద్దం మండలంలోని బొక్కసంపల్లి, కదిరి మండలం జౌకుల ప్రాంతాల్లో గోల్డ్ ఫీల్డ్ బ్లాకులు ఉన్నాయి.రామగిరి విషయానికి వస్తే భారత్ గోల్డ్ మైన్ అనే కంపెనీ 1984లో తవ్వకాలు జరిపింది. 2001లో ఆపేసింది. ఏటా 124 కిలోల బంగారం ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో పనులు ప్రారంభించినప్పటికీ.. వివిధ కారణాలతో ఆపేశారు. అయితే బంగారానికి ప్రస్తుతం మార్కెట్లో ఉన్న డిమాండ్.. దిగుమతులపై కాకుండా సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలనే ఆలోచనల మధ్య.. ఇప్పుడు మళ్లీ గోల్డ్ మైనింగ్ మీద ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలిసింది.

## ఏపీలో కేంద్ర కేబినెట్ విస్తరణం

**విజయవాడ మే 23, పెన్ పవర్:**
ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే-3 సర్కార్ మూడవ ఏడాదిలోకి అడుగుపెడుతున్న తరుణంలో, కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఢిల్లీ నుంచి గల్లీ దాకా ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కేంద్రంలో కీలక భాగస్వామిగా ఉన్నందున ఈ మార్పులు ఏపీ రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. మోదీ ప్రభుత్వం కొలువుదీరి రెండేళ్లు పూర్తవుతున్న వేళ, పాలనలో వేగం పెంచడానికి మరియు, మిత్రపక్షాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడానికి ఈ పునర్వ్యవస్థీకరణను ఒక అవకాశంగా భావిస్తున్నారు. ప్రస్తుతం ఏపీ నుంచి టీడీపీకి చెందిన రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ కీలక బాధ్యతల్లో ఉన్నారు. కొత్తగా పలువురి పేర్లు తెరపైకివస్తున్నాయి. రాజమండ్రి ఎంపీ పురందేశ్వరిని ఈసారి కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుంటారనే ప్రచారం బలంగా సాగుతోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు , 33% మహిళా కోటా అమలు దిశగా అడుగులు వేస్తున్న మోదీ ప్రభుత్వం, అనుభవజ్ఞురాలైన పురందేశ్వరికి కేబినెట్ ర్యాంకు ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. టీడీపీకి మరో సహాయ మంత్రి పదవి లేదా ఒక కేబినెట్ ర్యాంకు కేటాయించే అవకాశం ఉంది. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే సీనియర్ ఎంపీలకు ఈసారి ఛాన్స్ దక్కవచ్చని భావిస్తున్నారు. చంద్రబాబు నాయుడు తన పరిపాలనా దక్షతతో ఏపీని గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో కేంద్రంలో ఏపీకి ఎంత ఎక్కువ మంది మంత్రులు ఉంటే, రాష్ట్ర ప్రాజెక్టులకు నిధులు తీసుకురావడం అంత సులభం అవుతుంది. బీజేపీ కూడా వచ్చే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఏపీలో తన బలాన్ని పెంచుకోవడానికి టీడీపీని సంతృప్తి పరచడంతో పాటు, తన సొంత నేతలకు ఎలివేషన్ ఇవ్వాలని ప్లాన్ చేస్తోందికొందరు ప్రస్తుత మంత్రుల పనితీరు ఆధారంగా వారిని తప్పించి కొత్త ముఖాలకు అవకాశం ఇవ్వబోతున్నారు. ఏపీ నుంచి ఇప్పటి వరకు ఉన్న మంత్రుల పనితీరుపై ప్రధాని సంతృప్తిగా ఉన్నారని, కానీ రాష్ట్రానికి ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా అదనపు ప్రాతినిధ్యం ఇచ్చే దిశగా మోదీ ఆలోచిస్తున్నట్లు ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. జూన్ మొదటి వారంలో జరిగే ఈ మార్పులు ఏపీ రాజకీయ సమీకరణాలను మార్చబోతున్నాయి. ఎవరెవరికి కొత్తగా చాన్సులు వస్తాయో.. ఎవరికి ప్రమోషన్ దక్కుతుందో చూడాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

## తెరపై శ్యామల

**విజయవాడ మే 23, పెన్ పవర్:**
శ్యామల పేరు కొన్ని నెలలుగా రాజకీయాల్లో ఎక్కువ, టాలీవుడ్ ఇండస్ట్రీలో తక్కువ వినబడుతోంది. ఈ మధ్య కాలంలో నటన వైపు కన్నెత్తి చూడలేదు. యాంకరింగ్, యాక్టింగ్ అనేది చేయలేదు. అటువంటి శ్యామల సినిమాలో ప్రత్యక్షం అయ్యారు. దాంతో మళ్ళీ టాలీవుడ్‌లో రీ ఎంట్రీ ఇస్తున్నారా? అనే సందేహం కలుగుతోంది. ఇంతకీ, శ్యామల ఏ సినిమా చేశారు? ఆమెది రీ ఎంట్రీ అనుకోవాలా? అసలు విషయం ఏమిటి? అనేది చూస్తే...మే 22, 2026న 'రమణీ కళ్యాణం' విడుదలైంది. ఆ సినిమాలో హీరో సూర్య వశిష్ట స్నేహితుడిగా శ్రీనివాసరెడ్డి కనిపించారు. ఆయన భార్య పాత్రలో, ప్రేమ పెళ్లి చేసుకున్న మహిళగా శ్యామలకనిపించారు. ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే... ఈ సినిమా ఇప్పటిది కాదు. మినిమమ్ మూడేళ్ళ క్రితం చేసిన సినిమా అని టాక్. విడుదల ఆలస్యం అయ్యింది. దాంతో శ్యామల తెరపై కనిపించింది. అంతే కానీ... ఆవిడ రీ ఎంట్రీ ఏమీ కాదు. విచిత్రం ఏమిటంటే... ట్రైలర్‌లో కూడా ఆవిడని చూపించలేదు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు శ్యామల. ఆ పార్టీలో ఆవిడ 2019లో చేరినా... ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుంచి యాక్టివ్ అయ్యారు. అప్పటి నుంచి ఫిల్మ్ ఈవెంట్లలో తక్కువ... పొలిటికల్ ప్రెస్‌మీట్లలో ఎక్కువ కనిపించారు. ఇప్పుడు ఆ ప్రెస్ మీట్స్ కూడా పెట్టడం లేదు.వైసీపీ శ్యామలను పక్కన పెట్టిందని, అందువల్ల తాడేపల్లి కార్యాలయంలో ఆవిడ ప్రెస్ మీట్లు నిర్వహించడం లేదని రాజకీయ వర్గాల్లో వినబడుతోంది. అటువంటిది ఏమీ లేదని తాను వైసీపీలో ఉన్నానని శ్యామల సోషల్ మీడియా 'ఎక్స్'లో ట్వీట్ చేశారు. అంతే కానీ వైసీపీ ఆఫీసులో ప్రెస్ మీట్ పెట్టలేదు. అందుకని, 'రమణీ కళ్యాణం'లో కనిపించిన తర్వాత మళ్ళీ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇస్తున్నారేమో అని కొందరికి సందేహం కలిగింది. అసలు మ్యాటర్ ఏమిటంటే... ఆ సినిమా శ్యామల గతంలో నటించినది. వైసీపీలోకి వెళ్లి గతంలో రాజకీయ విమర్శలు చేసిన పలువురు ఆర్టిస్టులు మళ్ళీ సినిమాల్లోకి కనిపించడానికి ఎక్కువ సమయం పట్టింది. నటుడు అలీ సైతం తనను ఐదేళ్లు వాడుకుని వదిలేశారన్నట్టు మాట్లాడారు.

**కొంప ముంచిన హోమ్ మంత్రి ఆశ**
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఏ నేతకు ఎప్పుడు ప్రాధాన్యం లభిస్తుందో.. ఎప్పుడు లభించదో తెలియని పరిస్థితి. అధినేతకు తగ్గట్టు వ్యవహరించకపోతే ఆ పార్టీలో చాన్స్ ఉండదు. స్వయంగా నిర్ణయాలు తీసుకుని మాట్లాడుతామంటే కుదరదు. కచ్చితంగా స్క్రిప్ట్ ప్రకారం మాట్లాడాలి. లేకుంటే మాత్రం సైడ్ చేయడం ఖాయం. ఇప్పుడు యాంకర్ శ్యామల పరిస్థితి కూడా అదే. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాయిస్ వినిపించి అనవసరంగా తన కెరీర్ ను ఇబ్బందుల్లో పెట్టుకున్నారు. దీంతో ఆమె పూర్తిస్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతగా మారిపోయారు. హై కమాండ్ సైతం ఆమెను అధికార ప్రతినిధిగా నియమించి గౌరవించింది. ఇక శ్యామలకు తిరుగు ఉండదు అని అంతా భావించారు. కానీ ఇప్పుడు 10 నెలలు అవుతున్నా పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టే అవకాశం లేకుండా పోతోంది.

# ఈ సారి కష్టమే మంత్రి మేడమ్... !




**హైదరాబాద్ పెన్ పవర్:** గత ఎన్నికల్లో విజయం దక్కించుకున్న కొందరు నాయకులు.. వచ్చే ఎన్నికలపై దృష్టి పెట్టారు. వచ్చే ఎన్నికల్లోనూ విజయం సాధించాలని కొందరు పట్టుదలతో ముందుకు సాగుతున్నారు.
గత ఎన్నికల్లో విజయం దక్కించుకున్న కొందరు నాయకులు.. వచ్చే ఎన్నికలపై దృష్టి పెట్టారు. వచ్చే ఎన్నికల్లోనూ విజయం సాధించాలని కొందరు పట్టుదలతో ముందుకు సాగుతున్నారు. అయితే.. వీరి పరిస్థితి ఒక్కొక్క చోట ఒక్కొక్క రకంగా ఉంది. కొందరికి విజయం నల్లేరుపై నడక అన్నట్టుగా ఉంటే.. మరికొందరి పరిస్థితి ఇబ్బందిగా మారింది. అయితే.. ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలాంటి వారిలో సాలూరు ఎమ్మెల్యే కమ్ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఒకరు. విజయనగరం జిల్లాలోని సాలూరు నియోజకవర్గం నుంచి విజయం దక్కించుకున్న ఆమె.. ఎస్టీ సమీకరణల్లో భాగంగా మంత్రి అయ్యారు. అయితే.. ప్రస్తుతం ఆమె గ్రాఫ్ అంతగా పుంజుకోవడం లేదని స్థానికంగా పెద్ద ఎత్తున టాక్ నడుస్తోంది. దీంతో గత రెండు మాసాలుగా స్థానికంగా తిష్ఠ వేశారు. నియోజకవర్గంలో కలియ దిరుగుతున్నారు. ఇప్పుడున్న పరిస్థితిలో మంత్రులకు నిజంగానే తమ తమ నియోజకవర్గాలపై దృష్టి పెట్టడం ఇబ్బంది గానే ఉందన్నది వాస్తవం. ఒకవైపు మంత్రిగా బాధ్యతలు.. మరోవైపు ఇంచార్జ్‌గా ఉన్న జిల్లాల బాధ్యతలు వారికి ఊపిరి సలపడం లేదు. దీనికి తోడు.. సాలూరులో కుటుంబ రాజకీయాలు పెరిగిపోవడం.. మంత్రికి సెగ పెంచుతున్నాయి. ఇటీవల గ్రాఫ్‌లోనూ ఆమె వెనుకబడ్డారన్నది వాస్తవం. అంతేకాదు.. తన కుటుంబ సభ్యులపై విమర్శలు వచ్చాయి. ఈ పరిణామాల నుంచి బయట పడేందుకు మంత్రిగా సంధ్యారాణి ఎదురు దాడి వ్యూహాన్ని ఎంచుకున్నా రు. ఇదికూడా వర్కవుట్ కాలేదు. దీంతో ఇప్పుడు.. తానే స్వయంగా రంగంలోకి దిగారు. నియోజకవర్గంలో పాదయాత్ర సహా.. ప్రతి ఇంటి తలుపూ తడుతున్నారు. తన వర్గాన్ని మచ్చిక చేసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అంతేకాదు.. ఓటు బ్యాంకును కూడా పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. అయినా.. కూడా.. కుటుంబ రాజకీయ వ్యతిరేకత అయితే.. భారీగానే తగులుండడంతో ఈ సారికి కష్టం మేడమ్ అంటూ.. కొందరు వ్యాఖ్యలు చేస్తుండడం గమనార్హం.

# హైదరాబాద్‌లో ఘోరం: మాసబ్‌ట్యాంక్‌లో న్యాయవాదిని కారుతో ఢీకొట్టి దారుణ హత్య..

**హైదరాబాద్ పెన్ పవర్:** భాగ్యనగరంలో మరోసారి ఘోరకలి వెలుగుచూసింది. నడిరోడ్డుపై అందరూ చూస్తుండగానే ఒక లాయర్‌ను టార్గెట్ చేసి కారుతో తొక్కించి హత్య చేసిన ఉదంతం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. హైదరాబాద్‌లోని ప్రముఖ ప్రాంతమైన మాసబ్‌ట్యాంక్‌లో శనివారం ఉదయం జరిగిన ఈ దారుణ ఘటన నగరవాసులను ఉలిక్కిపడేలా చేసింది. గుర్తు తెలియని దుండగులు పక్కా ప్లాన్‌తో వేగంగా కారుతో దూసుకొచ్చి ఢీకొట్టడంతో.. తీవ్రంగా గాయపడిన ప్రముఖ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మాసబ్‌ట్యాంక్ ప్రాంతంలో నివసించే న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ శనివారం ఉదయం ఎప్పటిలాగే తన వృత్తిపరమైన బాధ్యతల్లో భాగంగా కోర్టుకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఉదయం వేళ తన ఇంటి నుంచి బయటకు వచ్చిన ఆయన రోడ్డు పక్కన పార్క్ చేసి ఉన్న తన కారు వద్దకు వెళ్లారు. చేతిలో ఉన్న బ్యాగ్‌ను కారు వెనుక సీట్లో పెట్టి, డ్రైవింగ్ సీట్లో కూర్చునేందుకు డోర్ తీస్తుండగా.. ఒక్కసారిగా మృత్యువు కారు రూపంలో దూసుకొచ్చింది. అప్పటికే లాయర్ కదలికలను నిశితంగా గమనిస్తూ, అక్కడ కాపుకాసి ఉన్న దుండగులు తమ కారును ఒక్కసారిగా రేస్ చేశారు. అతివేగంతో అమిత బలంతో ఖాజా మొయినుద్దీన్‌ను నేరుగా ఢీకొట్టారు. ఈ ప్రమాద తీవ్రతకు ఆయన కారు డోర్‌కు, దుండగుల కారుకు మధ్య నలిగిపోయి తీవ్ర రక్తస్రావంతో రోడ్డుపై పడిపోయారు. క్షణాల వ్యవధిలో ఈ దారుణానికి ఒడిగట్టిన దుండగులు, ఆ తర్వాత కారుతో సహా అక్కడి నుంచి వేగంగా పరారయ్యారు.



**ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి**
కారు బలంగా ఢీకొట్టడంతో ఖాజా మొయినుద్దీన్ తలకు, శరీర భాగాలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద శబ్దం విని వెంటనే బయటకు వచ్చిన కుటుంబసభ్యులు, స్థానికులు రక్తపు మడుగులో పడి ఉన్న ఆయన్ను చూసి షాక్‌కు గురయ్యారు. సమయం వృథా చేయకుండా వెంటనే స్పందించి, ఆయన్ను చికిత్స నిమిత్తం సమీపంలోని కార్పొరేట్ ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన శరీరం నుంచి భారీగా రక్తం పోవడంతో పరిస్థితి అత్యంత విషమంగా మారినట్లు వైద్యులు అత్యవసర విభాగంలో చేర్చి చికిత్స ప్రారంభించారు. నిపుణులైన వైద్య బృందం ఆయన ప్రాణాలు కాపాడేందుకు శతవిధాలా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. చికిత్స పొందుతూనే న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ కన్నుమూశారు. ఆయన మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.


**సీసీటీవీలో రికార్డైన నరరూప రాక్షసత్వం!**
ఈ ఘోర ఉదంతం మొత్తం ఆ ప్రాంతంలో అమర్చిన ఒక సీసీటీవీ కెమెరాలో స్పష్టంగా రికార్డైంది. లాయర్ మొయినుద్దీన్ కారు ఎక్కుతుండటం, వెనుక నుంచి కారు అతివేగంగా వచ్చి ఆయన్ను ఢీకొట్టడం.. ఆపై ఏమాత్రం ఆగకుండా దూసుకెళ్లడం వంటి దృశ్యాలు చూస్తే ఎవరికైనా ఒళ్లు గగుర్పొడవడం ఖాయం. ఇది ముమ్మాటికీ ప్రమాదం కాదని, పక్కా స్కెచ్‌తో ప్రణాళికాబద్ధంగా చేసిన హత్యేనని సీసీటీవీ విజువల్స్ చూస్తే అర్థమవుతోంది.
పోలీసుల ప్రాథమిక అంచనా ప్రకారం "నిందితులు బాధితుడి ఇంటి పరిసరాల్లోనే పొంచి ఉన్నారు. ఆయన ఎప్పుడు బయటకు వస్తారా అని వేచి చూసి, సరైన సమయం దొరగ్గానే అంతమొందించారు. ఇదొక టార్గెటెడ్ మర్డర్." అని తెలిపారు.

**రంగంలోకి దిగిన పోలీసులు.. దర్యాప్తు ముమ్మరం**
ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే మాసబ్‌ట్యాంక్ పరిధిలోని పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీమ్ రంగంలోకి దిగి ఆధారాలు సేకరించింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును వేగవంతం చేశారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులు ప్రయాణించిన కారు నంబర్‌ను ట్రేస్ చేసే పనిలో పడ్డారు. నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లలోని సీసీటీవీలను పరిశీలిస్తూ కారు ఏ మార్గంలో పారిపోయిందనే కోణంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

**హత్యకు కారణం ఏంటి? పలు అనుమానాలు!**
ఒక న్యాయవాదిని ఇంత దారుణంగా నడిరోడ్డుపై హత్య చేయడం వెనుక బలమైన కారణాలు ఉండే ఉంటాయని పోలీసులు భావిస్తున్నారు. ఖాజా మొయినుద్దీన్ ప్రస్తుతం కోర్టులో నడిపిస్తున్న ఏదైనా వివాదాస్పద కేసు దీనికి కారణమా? ఆయనకు ఎవరితోనైనా పాత కక్షలు గానీ, ల్యాండ్ సెటిల్‌మెంట్లకు సంబంధించిన గొడవలు గానీ ఉన్నాయా? కుటుంబ లేదా ఆర్థిక లావాదేవీల వల్ల ఎవరైనా ఈ ఘాతుకానికి ఒడిగట్టారా? అనే పలు కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నారు. నిందితులను అతి త్వరలోనే పట్టుకుని చట్టం ముందు నిలబెడతామని, ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ బేసిస్‌లో దర్యాప్తు చేస్తున్నామని ఉన్నతాధికారులు వెల్లడించారు. నగర నడిబొడ్డున లాయర్ దారుణ హత్యకు గురికావడం స్థానిక న్యాయవాద వర్గాల్లో తీవ్ర ఆగ్రహాన్ని, ఆందోళనను రేకెత్తించింది. నిందితులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# తమిళనాడు సీఎం విజయ్‌కు విరాట్ కోహ్లీ స్పెషల్ గిఫ్ట్.. నెట్టింట ఫోటోలు వైరల్!





**హైదరాబాద్ పెన్ పవర్:** భారతీయ సినిమా, రాజకీయాలు, క్రికెట్ కలయికతో కూడిన ఒక అద్భుతమైన సన్నివేశం ఇప్పుడు నెట్టింట సెన్సేషన్ సృష్టిస్తోంది. ఇటీవల తమిళనాడు కొత్త ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 'దళపతి' విజయ్ కి రన్ మెషీన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సూపర్ స్టార్ విరాట్ కోహ్లీ ఒక స్పెషల్ గిఫ్ట్ అందించారు. MRF సంస్థకు చెందిన టాప్ అఫీషియల్స్ ద్వారా విరాట్ కోహ్లీ స్వయంగా ఆటోగ్రాఫ్ చేసిన (సంతకం చేసిన) ఒక ప్రత్యేకమైన బ్యాట్‌ను సీఎం విజయ్‌కు చెన్నైలో అందించారు. ఐపీఎల్ 2026 క్వాలిఫైయర్-1 (Qualifier 1) మ్యాచ్‌కు ముందు ఈ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.

**క్లాసిక్ లుక్‌లో దళపతి:**
సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్న ఈ ఫొటోల్లో.. విరాట్ కోహ్లీ సైన్ చేసిన బ్యాట్‌ను అందుకుంటూ సీఎం విజయ్ ఎంతో సంతోషంగా కనిపించారు. సాంప్రదాయక తెల్లటి షర్ట్, వెష్టి (ధోతీ)పైన బ్లాక్ కోట్ ధరించిన విజయ్ క్లాస్ లుక్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. సినిమా రంగాన్ని వీడి, రాజకీయాల్లోకి వచ్చి, తమిళనాడు సీఎంగా సరికొత్త ప్రస్థానాన్ని ప్రారంభించిన విజయ్‌ను అభినందిస్తూ కోహ్లీ ఈ ప్రత్యేక బహుమతిని పంపినట్లు సమాచారం.

**క్రికెట్‌తో 'సీఎం విజయ్‌కు ప్రత్యేక బంధం:**
ఈ వైరల్ మూమెంట్ కేవలం ఒక గిఫ్ట్ ఇవ్వడంతోనే ఆగలేదు, విజయ్‌కు క్రికెట్‌తో ఉన్న పాత జ్ఞాపకాలను గుర్తు చేస్తోంది. ఐపీఎల్ ప్రారంభ సీజన్ (2008) లో చెన్నై సూపర్ కింగ్స్
జట్టుకు అఫీషియల్ బ్రాండ్ అంబాసిడర్‌గా విజయ్ వ్యవహరించారు. మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీతో విజయ్‌కు ఉన్న స్నేహం గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇప్పుడు ధోనీ తర్వాత విరాట్ కోహ్లీతో కూడా విజయ్‌కు సంబంధించిన ఈ కనెక్షన్ బయటకు రావడంతో ఇరు వర్గాల అభిమానులు పండగ చేసుకుంటున్నారు.

**మే 26న ధర్మశాలలో క్వాలిఫైయర్-1:**
ఒకవైపు సోషల్ మీడియాలో ఈ ఫోటోలు హల్‌చల్ చేస్తున్నప్పటికీ.. విరాట్ కోహ్లీ మాత్రం తన పూర్తి ఫోకస్‌ను ఐపీఎల్ ప్లేఆఫ్స్‌పైనే పెట్టాడు. మే 26 (మంగళవారం)న హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాల స్టేడియం వేదికగా జరగబోయే క్వాలిఫైయర్-1 మ్యాచ్ కోసం ఆర్‌సీబీ తీవ్రంగా శ్రమిస్తోంది. ఈ బిగ్ ఫైట్‌లో గుజరాత్ టైటాన్స్ (GT) తో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడనుంది.

# సీఎస్‌కే కొత్త కోచ్‌గా ఎంఎస్ ధోనీ అశ్విన్ సంచలన పోస్ట్!

**ఫ్లెమింగ్‌ను కోచ్ పదవి నుంచి మార్చాలని డిమాండ్**
**వరుసగా 3 సీజన్లలో ప్లేఆఫ్స్ చేరని చెన్నై సూపర్ కింగ్స్**
**పవర్ హిట్టింగ్ గేమ్ ఆడటంలో ఫ్లెమింగ్ వ్యూహాల వైఫల్యం**
**అతడి స్థానంలో ధోనీని తీసుకోవచ్చని అశ్విన్ సూచన**

**హైదరాబాద్ పెన్ పవర్:** చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) జట్టు హెడ్ కోచ్ పదవి నుంచి స్టీఫెన్ ఫ్లెమింగ్‌ను తొలగిస్తే కొత్త కోచ్ కోసం ఎక్కడో వెతకాల్సిన అవసరం లేదని టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. ఆ జట్టు మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీయే ఆ పదవికి అర్హుడని అశ్విన్ 'ఎక్స్' వేదికగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఐదుసార్లు జట్టుకు ట్రోఫీలు అందించిన ధోనీ ప్రస్తుతం సీఎస్‌కే డగౌట్‌లోనే ఉన్నాడని అశ్విన్ గుర్తుచేశాడు.

**ఫ్లెమింగ్‌పై ఎందుకు విమర్శలు?**
స్టీఫెన్ ఫ్లెమింగ్ 2009 నుంచి సీఎస్‌కే కోచ్‌గా కొనసాగుతున్నాడు. అతడి హయాంలో జట్టు ఎన్నో విజయాలు సాధించింది. అయినా గత మూడు సీజన్లుగా చెన్నై కనీసం ప్లేఆఫ్స్‌కు కూడా అర్హత సాధించలేకపోయింది. ప్రస్తుత ఆధునిక టీ20 క్రికెట్‌లో మిగతా జట్లు భారీ హిట్టింగ్‌పై దృష్టి పెడుతుంటే చెన్నై మాత్రం ఇంకా పాత పద్ధతులనే నమ్ముకుంటోందనే విమర్శలు వస్తున్నాయి. రాహుల్ త్రిపాఠీ, దీపక్ హుడా, డారిల్ మిచెల్ వంటి ఆటగాళ్లు ఈ పాత శైలి వల్ల రాణించలేకపోయారు.


**జట్టులో లోపాలు**



ప్రస్తుత సీజన్‌లో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఫామ్ కోల్పోవడం టాప్ ఆర్డర్ బ్యాటింగ్‌ను దెబ్బతీసింది. బౌలింగ్‌లో నూర్ అహ్మద్, అన్షుల్ కాంబోజ్ రాణిస్తున్నప్పటికీ.. ఒక సమర్థమైన బౌలింగ్ యూనిట్‌గా చెన్నై రాణించలేకపోతోంది. గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ తరహాలో చెన్నై బౌలింగ్‌లో ఆ పదును కనిపించడం లేదు. గాయం కారణంగా ధోనీ ఈ సీజన్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోవడంతో నాయకత్వ లోపం స్పష్టంగా తెలిసొచ్చింది.

# పంజాబ్ కింగ్స్ ప్లేఆఫ్స్ లెక్కలు ఇవే.. లక్నో చేతిలో ఓడితే మాత్రం ఇంటికే..!

**హైదరాబాద్ పెన్ పవర్:** సీజన్ ఆరంభంలో వరుసగా 7 మ్యాచ్‌ల్లో అజేయంగా గెలిచి రికార్డ్ క్రియేట్ చేసిన పంజాబ్ కింగ్స్ .. ఆ తర్వాత వరుస ఓటములతో ఇప్పుడు ప్లేఆఫ్స్ రేసు కోసం పోరాడాల్సిన పరిస్థితిని తెచ్చుకుంది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సేన నేడు లక్నోలోని ఎకానా స్టేడియంలో లక్నో సూపర్ జాయింట్స్ (ాా+) తో తమ చివరి లీగ్ మ్యాచ్ ఆడబోతోంది. ఈ 'డూ ఆర్ డై' మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ ప్లేఆఫ్స్ చేరాలంటే ఎలాంటి సమీకరణాలు ఉండాలో పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం..



| TEAMS | P | W | L | NR | PTS | NRR |
|---|---|---|---|---|---|---|
| RCB (Q) | 14 | 9 | 5 | 0 | 18 | +0.783 |
| GT (Q) | 14 | 9 | 5 | 0 | 18 | +0.695 |
| SRH (Q) | 14 | 9 | 5 | 0 | 18 | +0.524 |
| RR | 13 | 7 | 6 | 0 | 14 | +0.083 |
| PBKS | 13 | 6 | 6 | 1 | 13 | +0.227 |
| KKR | 13 | 6 | 6 | 1 | 13 | +0.011 |
| CSK (E) | 14 | 6 | 8 | 0 | 12 | -0.345 |
| DC | 13 | 6 | 7 | 0 | 12 | -0.871 |



పాయింట్ల పట్టికలో పంజాబ్ పరిస్థితి?:
చివరి లీగ్ మ్యాచ్‌కు ముందు పంజాబ్ కింగ్స్ ఖాతాలో 13 పాయింట్లు ఉన్నాయి. నెట్ రన్ రేట్ (ం0.227) పరంగా మెరుగ్గా ఉన్నప్పటికీ, కేవలం గెలుపు మాత్రమే పంజాబ్‌ను నేరుగా ప్లేఆఫ్స్ చేర్చే అవకాశం లేదు. మిగిలిన టీమ్స్ ఫలితాలపై కూడా పంజాబ్ కింగ్స్ ఆధారపడాల్సిందే.

**లక్నోపై పంజాబ్ గెలిస్తే:**
లక్నోపై గెలిస్తే పంజాబ్ 15 పాయింట్లకు చేరుకుంటుంది. దీంతో రేపు వాంఖెడే స్టేడియంలో ముంబై ఇండియన్స్‌తో జరిగే మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ (==) ఖచ్చితంగా ఓడిపోవాల్సి ఉంటుంది. అలాగే, రేపు ఈడెన్ గార్డెన్స్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=) ఒకవేళ గెలిచినా.. రన్ రేట్ పరంగా పంజాబ్‌ను దాటకుండా ఉండాలంటే ఇవాళ లక్నోపై పంజాబ్ భారీ మార్జిన్‌తో గెలవడం చాలా ముఖ్యం. ఈ లెక్కలన్నీ కుదిరితే పంజాబ్ 4వ స్థానంలో నిలిచి.. ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ా=ు) తో తలపడుతుంది.

**మ్యాచ్ రద్దయితే:**
లక్నోలో వర్షం పడే ఛాన్స్ లేనప్పటికీ, ఒకవేళ ఏదైనా కారణం వల్ల మ్యాచ్ రద్దయి పాయింట్లు పంచుకుంటే పంజాబ్ 14 పాయింట్లు మాత్రమే వస్తాయి.. ఈ పరిస్థితిలో రాజస్థాన్ రాయల్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ ఇద్దరూ తమ చివరి మ్యాచ్‌ల్లో ఘోరంగా ఓడిపోవాలని పంజాబ్ ఈ దేవుడ్ని ప్రార్థించాల్సి ఉంటుంది.

**లక్నో చేతిలో పంజాబ్ ఓడిపోతే:**
ఒకవేళ ఈరోజు జరిగే మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ఓడిపోతే.. 13 పాయింట్లతోనే నిలిచి ఎలాంటి సమీకరణాలు లేకుండా టోర్నమెంట్ నుంచి అధికారికంగా అవుట్ అవుతుంది.



**ఆధునిక హెయిర్‌స్టైల్‌లో లింక్డ్‌ఇన్‌ని ఇస్తున్న శోభితా ధూళిపాళ**

# ఒక్క లుక్‌తోనే అలజడి..తెల్లచీరలో వైష్ణవి గ్లామర్ వైరల్

'బేబీ' సినిమాతో ఓవర్ నైట్ స్టార్ గా మారిన మన తెలుగమ్మాయి వైష్ణవి చైతన్య, ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. మల్లెపూవు లాంటి తెల్లటి చీరలో వైష్ణవి దేవకన్యలా కనిపిస్తోంది. కేవలం హార్ట్ ఎమోజీలతో ఆమె పెట్టిన క్యాప్షన్ ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది. ఈ ట్రెడిషనల్ లుక్‌లో వైష్ణవి అందం చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు.

**దేవకన్యలా మార్చేసిన ఆ డిజైన్:**
వైష్ణవి కట్టుకున్న ఈ అందమైన వైట్ కలర్ కాస్ట్యూమ్‌ను 'అనూష రెడ్డి కోట్యూర్' ప్రత్యేకంగా డిజైన్ చేశారు. దానికి తగ్గట్టుగా 'ది జ్యువెలరీ గ్యాలరీ' అందించిన చోకర్ నెక్లెస్, గాజులు ఆమెకు మరింత రాయల్ లుక్‌ను తీసకువచ్చాయి. ఇక సెలబ్రిటీ స్టైలిస్టు సంధ్య, షెఫాలి, పల్లవి కలిసి వైష్ణవిని ఎంతో పద్ధతిగా, అందంగా ముస్తాబు చేశారు. ఫోటోగ్రాఫర్ సుజనా తన కెమెరాతో ఈ అందాన్ని అద్భుతంగా బంధించారు.

**షార్ట్ ఫిలిమ్స్ నుండి స్టార్ హీరోయిన్ వరకు:**
యూట్యూబ్‌లో 'సాఫ్ట్‌వేర్ డెవలపర్' వంటి షార్ట్ ఫిలిమ్స్‌తో కెరీర్ స్టార్ట్ చేసిన వైష్ణవి, ఆ తర్వాత 'అల వైకుంఠపురములో' వంటి పెద్ద సినిమాల్లో చిన్న క్యారెక్టర్స్ చేసింది. కానీ, 'బేబీ' సినిమా ఆమె తలరాతను మార్చేసింది. ఇక గతేడాది సిద్ధు జొన్నలగడ్డతో కలిసి 'జాక్' సినిమాలో నటించి అలరించిన ఈ ముద్దుగుమ్మ, ఇప్పుడు టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్లలో ఒకరిగా మారిపోయింది.

**'ఎపిక్' సినిమాతో రాబోతున్న కదలి:**
ప్రస్తుతం ఆనంద్ దేవరకొండతో కలిసి వైష్ణవి నటిస్తున్న రొమాంటిక్ డ్రామా 'ఎపిక్'. ఆదిత్య హాసన్ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా సమ్మర్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఇక ఇటీవల విడుదలైన టీజర్ ప్రేక్షకుల్లో మంచి అంచనాలను పెంచింది. ఇక ఈ సినిమాలో వైష్ణవి 'కదలి' అనే ఒక బోల్డ్ అండ్ ఇండిపెండెంట్ అమ్మాయి పాత్రలో నటిస్తోంది.

**సొంత నిర్ణయాలు తీసుకునే అమ్మాయి కథ:**
'కదలి' క్యారెక్టర్ గురించి వైష్ణవి మాట్లాడుతూ.. కథ వినగానే తనకు బాగా నచ్చేసిందని చెప్పింది. ఇక తన ఎమోషన్స్ ఏంటో, తన నిర్ణయాలు ఏంటో స్పష్టత ఉన్న ఒక ప్రాక్టికల్ అమ్మాయి పాత్ర ఇదని, ఈ తరం అమ్మాయిలందరికీ ఈ క్యారెక్టర్ బాగా కనెక్ట్ అవుతుందని నమ్మకం వ్యక్తం చేసింది. ఇక షూటింగ్ అంతా ఒక ఫ్రెండ్లీ వాతావరణంలో జరిగిందని ఆమె చెప్పుకొచ్చింది.గ్లామర్ రోల్స్ మాత్రమే కాదు, నటనకు ప్రాధాన్యమున్న పాత్రలు చేస్తూ వైష్ణవి చైతన్య దూసుకుపోతోంది. ఇక అటు వైట్ శారీ ఫోటోలతో కుర్రకారు మనసులు దోచుకుంటూనే, ఇటు 'ఎపిక్' సినిమాతో థియేటర్లలో అలరించడానికి సిద్ధమవుతోంది. మన తెలుగు అమ్మాయి ఇలాంటి మరిన్ని విజయాలు అందుకోవాలని ఆశిద్దాం.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com